Volume I-Issue IX

# విద్యార్థి వెలుగు

SEPTEMBER - 2018



## కుటుంబంగా దర్శనమును స్వతంత్రించుకొనుట

సంపాదకీయం

# ఉజ్జీవం

20వ శతాబ్దంలో సంభవించిన వెల్ష్ ఉజ్జీవం ప్రపంచంలో అతి పెద్ద క్రైస్తవ ఉజ్జీవమని చరిత్రకారులు చెప్తారు. 1903వ సం॥లో జోసెఫ్ జెన్‌కిన్స్ అను క్రైస్తవ మతబోధకుడు 'క్రీస్తుపై లోతైన విశ్వాసము' అను అంశముపై ఒక సమావేశమును ఏర్పాటు చేశాడు. ఆ సమావేశానికి హాజరయినవారు వారు గొప్ప ప్రభావముతో వారి వారి ప్రాంతములలో సువార్త సేవను ప్రారంభించారు. జోసెఫ్‌ను వారున్న ప్రాంతాలకు దేవుని వాక్యాన్ని బోధించడానికి ఆహ్వానించారు. దేవుని వాక్యం ద్వారా ప్రోత్సహించబడిన అనేకులు దేవుని సేవకు సమర్పించుకున్నారు. జి.టి.జోబ్, ఇవాన్ రాబర్ట్, షేత్ జాషువా వంటి గొప్ప బోధకులు ఈ ఉజ్జీవంలోనే ఉద్భవించారు. లక్షల మంది ప్రజలు మారు మనస్సు పొందారు. ఈ సువార్త ఉద్యమం స్కాట్‌లాండ్, ఇంగ్లాండ్ ప్రాంతాలకు వ్యాపించింది. మత్తుపానీయాలు సేవించే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఒక తుఫానులా ఈ ఉజ్జీవం ఇంగ్లాండ్ దేశాన్ని 1903-04 సంవత్సరాల మధ్య గొప్ప మార్పుకు గురిచేసింది. ఆధ్యాత్మిక విషయాలలోనే కాక ఇంగ్లాండు ఆధునీకరణకు ఈ ఉజ్జీవం కారణమయింది.

1949సం॥నకు ముందు మన దేశంలో అనేక క్రైస్తవ విద్యార్థి సంస్థలు విద్యార్థుల మధ్య సేవ చేస్తూ ఉన్నాయి. సౌవార్తీకరణ నుండి సామాజిక ఉద్యమం వైపుకు, దేవుని వాక్య అధికారం నుండి మానవ తార్కికత వైపుకు నెమ్మదిగా వారి దృష్టి మళ్ళింది. కాబట్టి క్రీస్తు కొరకు విద్యార్థి ఆత్మలను సంపాదిస్తూ, దేవుని వాక్యమైన బైబిల్‌లోని సత్యాలను వారికి స్పష్టంగా బోధించి క్రీస్తులో వారిని ధృఢంగా నిలబెట్టే ఒక సంస్థ ప్రారంభం కోసం ప్రార్థించే భారాన్ని దేవుడు కొంతమంది హృదయాల్లో ఉంచారు. అలాంటి భారం ముఖ్యంగా విద్యార్థులలో కలిగింది. ఉజ్జీవానికి ముందు ప్రార్థన పయనిస్తుంది. విద్యార్థి లోకంలో కూడా ఉజ్జీవానికి ముందు మద్రాసులోని ఒక చిన్న గదిలో 1949లో విద్యార్థుల ప్రార్థన ప్రారంభమైంది. ఆ చిన్న సమూహం ఒక పెద్ద జాతీయ ఉద్యమమై విద్యార్థి లోకంలో ఉజ్జీవాన్ని రగుల్కొల్పింది. దేవుడు ప్రొ. ఈనాక్ గారికిచ్చిన దర్శనాన్ని అనేక మంది వ్యక్తులు తమ సొంతం చేసుకొని ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపారు. ఫలితంగా అనేక యూనివర్సిటీలు, కళాశాలలు, వసతి గృహాలు ప్రభావితం చేయబడ్డాయి. విద్యార్థులు యేసుక్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించడం ప్రారంభమై విద్యార్థి సౌవార్తీకరణకు నాంది పల్కింది. 1954 సెప్టెంబరు 18వ తేదీన ఈ విద్యార్థి ఉద్యమం భారతీయ సౌవార్తిక విద్యార్థి సమాఖ్యగా రూపుదిద్దుకొంది.

ఈ ఉద్యమం సమాకాలీన సమస్యలకు జవాబునిచ్చే విద్యార్థులను లేవనెత్తాలి. భావితరాన్ని నిర్దేశించే కీలక స్థానాలను మార్పునొందిన విద్యార్థులు చేపట్టి ప్రభావితం చేయాలి. క్రీస్తు కేంద్రిత విద్యార్థి జీవితాలు సంఘంలో, సమాజంలో దిశ, నిర్దేశంచేయాలి. అందుకోసం ప్రభువిచ్చిన దర్శనానికి లోబడి నువ్వు నేను ఆదర్శనాన్ని స్వతంత్రించుకోవాలి.

– విజయప్రసాద్



SEPTEMBER 2018
విద్యార్థి
వెలుగు
A publication of the UESI-TS Publication Trust

# contents

దర్శనాన్ని సొంతం చేసుకొనుట | 4
దర్శనమును అందించు | 8
దేవుని దర్శనం | 9
అసాధ్యం - సుసాధ్యం | 19
మతిమరుపు గ్రాడ్యుయేట్ | 21
పాలిథిన్ తో పరేషాన్ | 24




## UESI Formation Day
## 18th September 1954

Our hearts are filled with gratitude and praises unto the Lord as we celebrate 65th foundation day of UESI. It is long and fruitful journey touching millions of students across the nation with the love of our Lord Jesus Christ. I thank God for giving all of us the privilege of serving Him through UESI. In this connection, let us observe EU Sundays at our places and let us joyfully recommit ourselves to the Lord on this historic occasion.

- Bro. Sudhir Kumar Gaddam,
State Secretary, UESI Telangana

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura
A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to

Ph. 7386598974/ 8074042465

## TOPICS:

Oct - Prayer
Nov - Social Media
Dec - Thanksgiving
Jan - Promise Keeping
Feb - Exams
March - Knowing and Doing God's Will

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
Members:
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com




# కుటుంబంగా దర్శనాన్ని సొంతం చేసుకొనుట

**దేవుడు** మానవులను స్త్రీ, పురుషులుగా సృష్టించడమే కాదు గాని, వివాహ బంధాన్ని ఏర్పరచి తన సంపూర్ణ ఉద్ధేశాలను నెరవేర్చుటకు వివాహమును, కుటుంబమును రూపకల్పన చేశాడు. దేవుని రాజ్యమును ఈ భూమిపై స్థాపించుటలో కుటుంబము అత్యంత ప్రాముఖ్యమైన పాత్రను పోషించుచున్నది. దేవుని యొక్క పరిశుద్ధమైన ప్రభావమును తెలియజేయుటకు, భద్రపరచుటకు, విస్తరింపజేయుటకు కుటుంబము ఒక సాధనమైయున్నది. ఆయన సత్యాలు నిలచియుండటకు, బోధింపబడుటకు గృహము అనువైన ప్రదేశము. క్రైస్తవ గృహమును దర్శించుట ద్వారా దేవుని మంచితనము, ఆయన ప్రేమ, క్రమము, ప్రీతికరమైన సంభాషణ, ఒడంబడిక మరియు ఆయన ధర్మశాస్త్రమును గూర్చిన జ్ఞానమును పొందుతాము.

**పునఃశ్చరణకు విరామం (Pause for reflection):**

మీ కుటుంబాన్ని దర్శించడం ద్వారా దేవుని గూర్చి, దేవుని మార్గముల గూర్చి ఒక వ్యక్తి తెలిసికొనదగిన మూడు అంశాలు ఏవి ?

కుటుంబము యొక్క నాలుగు ముఖ్యమైన ఉద్ధేశాలు ఆదికాండము 1:26-28 వాక్యభాగములోని నియమములో తెలియజేయడమైనది. "దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము, వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏల ఎదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీని గాను, పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోబరుచుకొనుడి. సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను."

పై భాగము నుండి కుటుంబము పై దేవుని ఉద్ధేశములు ఈ విధంగా ఉన్నాయి :-

1. దేవుని యొక్క స్వరూపమును ప్రతిబింబించుటకు (మన స్వరూపంలో)
2. దేవుని యొక్క ప్రభుత్వ నిర్వహణ
3. దేవుని యొక్క వారసత్వమును పెంపొందించుట, కొనసాగించుట
4. దేవుని బిడ్డలను తర్ఫీదు చేయుట (ఆశీర్వాదపాత్రుల ంగా చేయుట)

మొదటి కుటుంబము దేవుని నియమములను ఉల్లంఘించినపుడు, ఆదాము కుటుంబము, ఆ కుటుంబము ద్వారా వచ్చిన అన్ని కుటుంబములు తీవ్రమైన ప్రభావానికి గురైనాయి. (రోమా 5:12) దేవుడు తన ఉద్ధేశములను మానవుని ద్వారా నెరవేర్చుటకు వీలు కాలేదని స్పష్టమవుతుంది. అయితే దేవుడు కుటుంబమును విడిచిపెట్టలేదు.

క్రైస్తవ కుటుంబములను, తన యొక్క విమోచన కార్యమును సఫలపరచుటకు, వారి తరములో సేవ చేయువారికి దర్శనమును ఇచ్చుటకు దేవుడు స్థాపించెను. దర్శనమును సొంతం చేసుకొనకుండా కుటుంబములు దేవుని హృదయపూర్వకముగా సేవించలేవు, ఆశించిన ఫలితాలు కూడా పొందలేవు. కాబట్టి దేవుడిచ్చిన దర్శనమును సొంతం చేసుకొని మన తరములో ఆయనను సేవించుట చాలా ప్రాముఖ్యమయినది. కుటుంబములుగా దేవుడిచ్చిన దర్శనమును సొంతం చేసుకొని మరియు సఫలము

చేసిన కొన్ని బైబిలులోని ఉదాహరణలను చూద్దాం.

ఆదికాండము 5:32 నందలి ఆ దినాలలో చెడిపోయి, బలాత్కారముతో నిండిన సమాజము నుండి దేవుని చేత ఎన్నుకోబడిన నోవహు కుటుంబమును గూర్చి అధ్యయనం చేద్దాం. అన్నియూ కూడా ఎంతో నిమ్మళముగా ఉన్నట్లున్న దినములలో నోవహు జల ప్రళయమును ముందుగా ఊహించి ఓడ నిర్మాణమునకు దేవుని ద్వారా దర్శనమును పొందెను. దేవుడు ఆదేశించినపుడు నోవహు, ఆయన భార్య, బిడ్డలు అందరూ ఆ దర్శనమును స్వతంత్రించుకొని అద్భుతముగా అనేక వ్యతిరేకతల మధ్య ఓడ నిర్మాణమును చేసిరి. కుటుంబ సభ్యులందరూ విమోచనా ప్రణాళికలో సమకూర్చబడుటకు ఓడలో ప్రవేశించారు. ఓడను అన్ని ప్రాణులకు తెరచునట్లు దేవుడు నోవహును ఆదేశించాడు. మొట్టమొదటిగా గృహమును తెరచునట్లు దేవుడు ఆదేశించాడు. నోవహు అతని కుటుంబము, భార్య, కుమారులు, కోడళ్ళు దేవుని ఉద్దేశమయిన ప్రాణులను, తమను తాము పరిరక్షించుకొనుటను సొంతం చేసుకొని దేవుని పనిని కొనసాగించారు.

**పునఃశ్చరణ కొరకు విరామం (Pause for reflection):**
నీ ప్రాంతంలో పయనీరింగ్ పనిని చేయమని దేవుడు నిన్ను అడిగినపుడు ఆ ప్రాంతంలో పరిచర్యను ప్రారంభించుటకు సంబంధించిన విషయములను ఆలోచించుము.

ఆదికాండము 12వ అధ్యాయములో దేవుడు తన పరిశుద్ధమైన ఉద్దేశములను భద్రపరచుటకు, విస్తరింపచేయుటకు ఒక మనిషిని ఆయన సంతతిని ఎంచుకొనెను. అబ్రహామును ఒక దర్శనముతో అతని దేశమును, అతని బంధువులను అతని గృహమును విడిచిపెట్టి తాను చూపించు దేశమునకు వెళ్ళుటకు దేవుడు పిలిచెను. అబ్రహాము, శారా కుటుంబముగా దేవుని దర్శనమును స్వతంత్రించుకొని దేవుని పిలుపుకు లోబడ్డారు. తాను ఎక్కడకు వెళుతున్నాడో తెలియకుండానే అబ్రహాము విశ్వాసముతో తనకు స్వాస్థ్యముగా యివ్వబడు స్థలమునకు వెళ్ళుట ద్వారా లోబడ్డాడు. శారా ఆయనను వెంబడించింది. జనాంగముల కొరకు దేవుని దర్శనములు స్వతంత్రించుకొనుటలో నమ్ముట, లోబడుట మొదలగు విషయాలలో అబ్రహాము సరిగా లేకపోయిననూ అతనిని ఉపయోగించి ప్రపంచానికి అతని కుటుంబం ద్వారా గొప్ప ఆశీర్వాదములు ఇచ్చుటకు దేవుడు ఇష్టపడినాడు. ఈ దినాలలో కూడా దేవుడు కుటుంబాలను ఆయన పరిశుద్ధ మరియు ఉత్తమమైన ఉద్దేశాలను (నెరవేర్చుటకు) విస్తరింపచేయుటకు వేదికగా చేసుకుంటాడు.

ప్రతి క్రైస్తవ కుటుంబము అది రూపుదిద్దుకొనకముందే లేక దానికంటే ముందే దేవుడు తన వాక్కును నెరవేర్చుటకు తమ కొరకు ఒక ప్రత్యేకమైన పిలుపున్నదని అబ్రహాము సంతానము క్రీస్తు ద్వారా భూమిపైన ఉన్న అన్నీ కుటుంబములు ఆశీర్వదింపబడును అని దేవుడు ఆది 12:3లో అబ్రహాముకు చేసిన వాగ్దానము. "భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదించబడును" నెరవేరాలని తెలుసుకొనవలెను. అబ్రహాము యొక్క ప్రాముఖ్యమైనటువంటి పాలు ప్రపంచానికి యేసు క్రీస్తు ద్వారా వచ్చింది. విశ్వాసులందరు క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా అబ్రహాము సంతానమని పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా బోధిస్తుంది. (రోమా 2:29, 4:13, గలతీ 3:29) ఈ ప్రవచనము, మరియు బాధ్యత ఈ ప్రపంచమును ఆశీర్వదించు ననునది ఆ దినాలలో మనకు చెందినది. మన విశ్వాసము, లోబడుట ద్వారా నేటి విద్యార్థి లోకము, కళాశాల ప్రాంగణములు ఆశీర్వాదము నొందుట అనునది ప్రస్తుత అత్యవసరమైన విషయము.

**పునఃశ్చరణ కొరకు విరామం (Pause for reflection):**
నీ ప్రాంతము, నీ సమీప ప్రాంతములోని విద్యార్థి సమాజము ఆశీర్వదింపబడుట అనే దేవుని దర్శనమును స్వతంత్రించు కొనుటలో నీ విశ్వాసము, నీ విధేయత, పాల్గొనుట అనునవి అబ్రహాము దేవుని దర్శనమును స్వతంత్రించుకొనుటతో పోల్చుకొనిన, ఏ విధంగా ఉన్నాయి ?

దేవుడు మోషేను (కుటుంబ సహితముగా) పిలిచి ఈ విధంగా అన్నాడు,"నేను ఐగుప్తులో నున్న ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని. పనులలో తమ్ము కష్టపెట్టు వారిని బట్టి వారు పెట్టిన మొరను వింటిని. వారి దుఃఖములు నాకు తెలిసేయున్నవి. కాబట్టి ఐగుప్తీయుల చేతిలో నుండి వారిని విడిపించుటకును, ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు.... పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకును దిగి వచ్చియున్నాను. ఇశ్రాయేలీయుల మొర నిజముగా నా యొద్దకు చేరింది. ఐగుప్తీయులు వారిని పెట్టుచున్న హింస చూచితిని. కాగా రమ్ము, నిన్ను ఫరో యొద్దకు పంపెదను, ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెను." ప్రారంభంలో కొన్ని అనుమానాలున్నా చివరకు దేవుని దర్శనాన్ని స్వతంత్రించుకొన్నాడు.

ఏ విధంగా దేవుడు తన విమోచనా దర్శనమును మోషే వ్యతిరేకించకుండా దానిలో కొనసాగుటకు ఆయనను నడిపించాడు ?

1. మోషే – "నేనెంతటివాడను ?" (నిర్గమ 3:11) నేను నిన్ను పిలిచాను. నీవెవరవనేది ముఖ్యము కాదు కానీ నేను ఎవరిని ? నేను ఏమి చేయమని కోరుచున్నాను? నిర్గమ 3:1-12

2. మోషే – "వారితో నేనేమి చెప్పవలెను ?" (నిర్గమ

3:13) నేను ఉన్నవాడను అనువాడనై యున్నానని మోషేతో చెప్పెను మరియు ఆయన ఉండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను. (3:14-22)

3. మోషే - "వారు నన్ను నమ్మరు, నా మాట వినరు. " (నిర్గమ 4:1) వారికి కావలసిన ఋజువులను తెల్పుము మరియు వివేకముతో వారి అనుమానములు తీర్చుము. నిర్గమ (4:2-9)

4. మోషే - "నేను మాట నేర్పరిని కాను" (నిర్గమ 4:10) నాపై నమ్మిక ఉంచుము నీ కొరకు చేయునదంతా నీకు చూపించెదను. (నిర్గమ 4:11)

5. మోషే - "పంపతలంచిన వానినే పంపుము" (నిర్గమ 4:13) మోషే యొక్క చిట్టచివరి తిరస్కారము "ప్రభువా! నేను కాదు" దేవుడు మోషేను సమ్మతింపజేశాడు. యిష్టపడని తన సేవకుని తన విశ్వసనీయతపై నమ్మకముంచుమని కోరాడు. నమ్ముటకు మరియు దర్శనాన్ని కొనసాగించుటకు నిర్ణీత సమయమున్నది.

### పునఃశ్చరణకు విరామం (Pause for reflection) :

దేవుని దర్శనాన్ని కొనసాగించుటకు వ్యతిరేకముగా నీలోని తిరస్కరించు అంశములు ఏవి? తిరస్కరించు విషయములను అధికమించుటకు దేవుని సమ్మతింపజేయు స్వరమును నీవు వినగలుగుచున్నావా ?

దేవుడు యోహోషువాను (కుటుంబముగా) పిలిచాడు, తన దర్శనమును ఇచ్చాడు. ప్రారంభములో కొన్ని భయాలు ఉన్ననూ వారు దర్శనము స్వంతం చేసుకున్నారు, యొర్దాను దాటి వాగ్దాన భూమిని స్వతంత్రించుకున్నారు. యోహోషువా గ్రంథం ముగింపులో తన చివరి సవాలుతో కూడిన సందేశములో పెద్దలను, ప్రజలను సంబోధిస్తూ "నేనునూ నా ఇంటి వారునూ యెహోవాను సేవించెదము" (24:15) అని యితర దేవతలను సేవించము అని ధృవపరుస్తూ స్పష్టీకరించాడు.

### పునఃశ్చరణకు విరామం (Pause for reflection) :

వ్యతిరేకతను ఎదిరించి నిలుచుటకు నీ కుటుంబ సహకారమును తీసుకుంటావా ?

ప్రభువు మార్గమును సరాళము చేయు పని కొరకు శిశువును సిద్ధపరచుటలో జకర్యా కుటుంబము ప్రముఖ పాత్రను పోషించింది. యోసేపు, మరియు దేవుని దర్శనమునకు లోబడి లోకరక్షకుని లోకమునకు అందించే బృహత్ ప్రణాళికను సంపూర్తి చేసారు.

### పునఃశ్చరణకు విరామం (Pause for reflection):

అవమానము, శ్రమకు అతీతంగా నీవు దర్శనమును స్వతంత్రించుకొని నీ జీవితములో దేవుని ఉద్దేశ్యములను కొనసాగించగలవా ?

దేరాలు కుట్టువారైన అకుల, ప్రిస్కిల్ల వివిధ ప్రదేశములు సంచరిస్తూ, తిరుగుతూ వారు పౌలు లాంటి వారికి ఆతిథ్యమిచ్చుటలో, అపోల్లో లాంటి వారిని సరిదిద్దుటలో నిమగ్నమయ్యారు. కుటుంబముగా వారు దేవుని దర్శనమును స్వతంత్రించుకొని ఆ దర్శనమును అనుసరించి పని చేశారు.

### పునఃశ్చరణకు విరామం (Pause for reflection):

అవసరము ఉన్న ప్రదేశమునకు నీ కుటుంబమును తరలించుచున్నావా ?

సమకాలీన కుటుంబములలో ప్రొ. ఇనాక్ గారి కుటుంబము భారత దేశములోని విద్యార్థుల కోసం దేవుని దర్శనమును అందుకొని ఆయన తరములో దానిని సంపూర్తి చేసి తన తరువాతి తరమునకు అదే దర్శనమును అందించాడు.

దేవుని దర్శనమును స్వతంత్రించుకొనుటలో, దానిని సంపూర్తి చేయుటలో పైన ఉదహరించిన కుటుంబములన్నియు ఎన్నో సవాళ్ళను, సమస్యలను, భయాలను, వ్యాకులతను ఎదుర్కొన్నాయి. కాబట్టి భవిష్యత్తును గూర్చి చింతించక దర్శనాన్ని స్వతంత్రించుకొని సంపూర్తి చేయవలయును.

పై ఉదాహరణలన్నిటిలో ఒక ప్రాముఖ్యమైన విషయమును మనం గమనించవచ్చు. దేవుడు గృహ యజమానిని, అతని కుటుంబము భార్య, పిల్లలను ఒక సమూహముగా (Team) ఆయన దర్శనమును స్వతంత్రించుకొనుటకు, లోబడుటకు, మరియు ఇతరుల కొరకు దేవుని స్వప్నమును సంపూర్తి చేయుటకు పిలిచాడు కానీ తమ కోసం తాము జీవించుట కొరకు కాదు. దర్శనమును కుటుంబంగా స్వతంత్రించుకొనే ముందు భార్య భర్తలు ఒకరినొకరు సరిగా అర్థం చేసుకోవాలి. ఒకరికొకరు సరియైన సంబంధ బాంధవ్యము లేకుండా భార్య, భర్తగా దర్శనమును స్వతంత్రించుకొనలేము, కుటుంబముగా పాల్గొనలేము. కుటుంబముగా స్వతంత్రించుకొనుట, పాల్గొనుటకు వ్యక్తిగతముగా దేవునితో సంబంధం కలిగి ఉండాలి. దేవునితో కూడా, మరియు ఒకరికొకరు సంబంధం కలిగి, భార్యభర్తలుగా ఇచ్చుకొనేవారిగా ఉండాలి. తల్లితండ్రులుగా పిల్లలతో కలిసి టీమ్‌గా పనిచేసే వారుగా ఉండాలి. ప్రాధాన్యతల క్రమములో యెరుషలేము మన గృహము. ఇచ్చుట (త్యాగము) మన గృహం నుండి ప్రారంభం కావాలి. కుటుంబములో అపజయము పొందితే అన్నీ విషయాలలో కూడా అపజయాన్ని ఎదుర్కొంటాము. కాబట్టి కుటుంబము స్వాధీనపరచుకోవాలి (1 తిమోతి 3:5) పరిచర్యను సొంతం చేసుకున్న కుటుంబాల నుండి ఆశించదగినవి.

- దర్శనం కలిగి ఉద్యమమం యొక్క పని గురించి, ఉద్దేశాలు, సిద్ధాంతాలు, ప్రత్యేకతలు మౌళిక విలువలు తెలిసి ఉండాలి.

- కుటుంబముగా ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీ, ఇతర రి ట్రీటులకు హాజరు కావాలి.

- విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను మెంటరింగ్ చేయాలి.

- మౌళిక విలువలను పాటించాలి తద్వారా ఇతరులు అనుసరించాలి.

- విరివిగా వారి సమయం తలాంతులను, ధనమును స్థానిక, రాష్ట్ర, జాతీయ అవసరాలకు వాడాలి.

- కుటుంబముగా దేవుని వాక్యము ద్వారా నింపబడాలి.

- సహవాసంలో గృహనిర్వాహకత్వం, తల్లి, తండ్రి, పాత్రలు పోషించాలి.

- వాళ్ళు ఉన్న ప్రదేశములోని విద్యార్థులతో, గ్రాడ్యుయేట్లతో సంబంధం కలిగి ఉండాలి.

- సవరించవలసిన ఏ విషయమైనా వారు గమనించిన వాక్యమునను సరించి సున్నితముగా సవరించాలి.

- స్థితిని బట్టి కాక సేవా నాయకత్వమును కలిగి ఉండాలి.

- ఉద్యోగము, కుటుంబము, పరిచర్య విషయములో ప్రాధాన్యతలను బట్టి సమయం కేటాయించుట.

- నాయకత్వమును అభివృద్ధి పరచి, భావితరానికి పని బాధ్యతను అప్పగించాలి.

- విద్యార్థి, గ్రాడ్యుయేట్, స్టాఫ్ నుండి నాయకులను ఎంపిక చేయుటకు జ్ఞానము కలిగి ఉండాలి.

- సంఘముతో సంబంధబాంధవ్యాలు కలిగి ఉండేటట్లు చూచుట

- నూతన కుటుంబాలకు ఆ దర్శనాన్ని అందించుటలో.

- ఇతర విద్యార్థి సంఘాలతో, ప్రేషిత సంఘాలతో సంబంధం కలిగి ఉండాలి.

**పునఃశ్చరణకు విరామం (Pause for reflection) :**

పై విషయాలను అమలుపరచుటకు ఇష్టపడతావా?

దర్శనాన్ని సొంతం చేసుకున్న కుటుంబములు వారి గృహాలను తెరవాలి ఎందుకనగా తెరచిన గృహాలు క్రింది విషయాలలో వాని ప్రభావం కలిగి ఉంటాయి.

1. తెరచిన గృహము సువార్త కేంద్రము :

లోబడుట, నమర్పించుకొనుట, పశ్చాత్తాపము, క్షమాపణ, సమన్వయ పరచుకొనుట మొదలుగునవి అతిథులు తమ కుటుంబ జీవితములో కూడా అనుభవించునట్లు చేయును. మరియు యేసుక్రీస్తుకు తమ జీవితములు సమర్పించుటకు ప్రోత్సాహపరచును. సాధారణముగా తోటి వారికి సువార్త పంచుటకు అది ఒక ప్రాముఖ్యమైన ప్రదేశము.

2. తెరచిన గృహము ఒక శిక్షణా ప్రదేశము :

ఆతిథ్యము, ప్రేమ, దయ, ఓర్పు, సహకారము, సమూహముగా పనిచేయుట మొదలగు వానిని తమ మాదిరి జీవితము ద్వారా యువతరానికి సాధారణముగా అందించవచ్చు. చిన్న గుంపులను ఆహ్వానించి వారికి బోధించవచ్చు.

3. ఒంటరి వారికి తెరచిన గృహము మరో పరలోకం :

ఇంటి నుండి దూరముగా ఉన్న విద్యార్థులకు తెరచిన గృహము పరలోకము వంటిది. హాస్టల్‌కు (వసతి గృహము) వచ్చిన విద్యార్థులలో చాలా మందికి ఇంటి బెంగ ఉంటుంది. అన్యవిశ్వాసం నుండి వచ్చిన విద్యార్థులు, గృహం నుండి గెంటి వేయబడిన విద్యార్థులకు తెరచిన గృహము లోనికి ఆహ్వానాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తారు.

**పునఃశ్చరణకు విరామం :**

**పరిచర్య కొరకు నీ గృహాన్ని తెరచుటకు నీవు యిష్టపడతావా ?**

**– శ్రీ&శ్రీమతి బి. రంగనాథం,**
రిటైర్డ్ సీనియర్ ఆఫీసర్,
వైజాగ్ స్టీల్ ప్లాంట్, విశాఖపట్టణం




**సవరణ**

ఆగష్టు సంచికలోని ముఖచిత్ర కథనంలో పేజి నెం 4లోని 'బి' పాయింట్‌లో "Euangelizo" అని గమనించ మనవి. – ఎడిటర్ వి.వి.



ప్రత్యేకం

# దర్శనమును అందించు !

తన సార్వభౌమాధికార కృపలో ఆయన సాధనములుగా కొంతమంది వ్యక్తులను ఏర్పరచుకున్నారు. వారి ద్వారా తన యొక్క పరలోక సంబంధమైన ప్రణాళిక మరి యు ఉద్దేశములను నెరవేర్చుకొనుటకు యిష్టపడ్డాడు. ఇది ఒక వ్యక్తి ద్వారా లేక కొంతమంది వ్యక్తుల సమూహము ద్వారా నెరవేర్చుటకు, దేవుని ప్రజలు మేలు పొందుటకు ఆయన పూనుకొన్నాడు.

ప్రొ. ఈనాక్ మరియు ఆయన భార్య కుటుంబముగా దేశములలోని అనేక మంది నశించిపోయే విద్యార్థులను క్రీస్తు కొరకు సంపాదించే దర్శనమును పొందారు. ఈ కుటుంబమును యుఇయస్ఐ శాశ్వతముగా జ్ఞప్తి యందుంచుకుంటుంది. ఈ ఉద్యమానికి వీరు నిర్మాణకులు. ఇది ఒక చిన్న గదిలో ప్రారంభమై భారతదేశ నలుమూలల వ్యాపించింది.

'దర్శనం' అనేది అది దేవుని నుండి వస్తుంది. దర్శనం ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి లేక సమూహానికి అందిపంబడుతూ ఉంటుంది. దర్శనం కొనసాగుతూ ఉంటుంది.

**మన దర్శనం :**

**" మార్పు చెందిన విద్యార్థులు ప్రభువైన యేసు క్రీస్తు శిష్యులుగా కళాశాల ప్రాంగణాలను, దేశాన్ని ప్రభావితం చేయడం"**

1949వ సం॥లో ఒక శుక్రవారం సాయంత్రం టామ్ తిర్లే, గోకనేయా, సైమన్ అను ముగ్గురు విద్యార్థులతో ప్రొ. ఈనాక్ చిన్న ప్రార్థనా గుంపును ఏర్పరచారు. విద్యార్థుల మధ్య పరిచర్యకు శక్తినిచ్చే ప్రార్థనా కేంద్రముగా ఆ చిన్న ప్రార్థనా గుంపు ప్రారంభమయింది. సిలువపై క్రీస్తు చేసిన పాపపరిహారమును నమ్మడం ద్వారా వచ్చే రక్షణను నొక్కిచెప్తూ, దేవుని వాక్యం ద్వారా విద్యార్థుల జీవితాలను నిరి ్మంచే ఒక విద్యార్థి ఉద్యమమును ప్రారంభించునట్లు దేవుడు తనను బలపరుస్తున్నాడని ప్రొ. ఈనాక్‌కు అర్థమయింది. భారతదేశంలోని విద్యార్థులకు సువార్త అందాలనే భారంతో సమూహంలోని సీనియర్ విద్యార్థులు రెండు సంవత్సరాలు ప్రొ. ఈనాక్ గృహంలో ప్రార్థించారు. మద్రాసు, వెల్లూరు, కోయంబత్తూరు లలో ప్రారంభించబడిన విద్యార్థుల మధ్య పరిచర్య 1954 సం॥ సెప్టెంబరు 18వ తేదీన యూనియన్ ఆఫ్ ఇవాంజలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా అను ఒక గొప్ప విద్యార్థి ఉద్యమంగా ఏర్పడింది. దేవుడు ప్రొ. ఈనాక్‌కు యిచ్చిన దర్శనం స్పష్టతను రూపుదిద్దుకుంది.

యేసుక్రీస్తును అంగీకరించిన ప్రతివ్యక్తి దేవుని చేత పిలువబడ్డాడు. తమ తరువాతి తరమునకు తన మాదిరి జీవితమును ఉంచి అది వారిపై ప్రభావము చూపునదిగా ఉండునట్లు తమ జీవితము కొనసాగించాలి. యేసుక్రీస్తు శిష్యులకు తన చిట్టచివరి ఆజ్ఞలో మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి అని శిష్యులతో అంటాడు. పరలోకానికి ఆరోహణుడవుతూ యేసు శిష్యులతో మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకు, నాకు సాక్షులై యుందురని చెప్పాడు.

మన తరువాతి తరమునకు మాదిరిగా ఉండాలంటే మొదట దేవుడిచ్చిన దర్శనమును స్వతంత్రించుకుని దానిని కొనసాగిస్తూ మాదిరి జీవితమును జీవించాలి. అటువంటి జీవితాలు మన పితరులు జీవించారు. వారిలో డేవిడ్ సి.సి. వాట్సన్, డా. టి. నార్టన్ స్టెర్రెట్, ప్రొ. ఈనాక్, డా. జాన్‌మూడీ, హెచ్.యస్. పొన్నురాజు, చాందాపిళ్ళా, జోసెఫ్ అభిషేకరావు తమ జీవితాలను మాదిరి జీవితాలుగా మనముందు ఉంచిపోయారు.

జీవము గల దేవుని, చరిత్రలో మనం చూస్తాము. చరిత్రలో ఆయన గొప్ప కార్యములు, అద్భుతములను చేసిన దేవుడు. లేఖనముతో ఆయన తన ప్రజలను తాను చేసిన గొప్ప కార్యములను జ్ఞప్తి యందుంచుకోవాలని వారి కొరకు చేసిన అద్భుత కార్యములను గుర్తెరగాలని, భయముతో ఆయనను అనుసరించాలని ఆజ్ఞాపించాడు. తరువాతి తరములు ఆయనకు భయపడి, ఆయనను అనుసరించి, ఆయనను సేవించారు. మన పితరులు కూడా ప్రేమని, దేవుని వాక్యమును అనుసరించి, ఆ ప్రకారముగా జీవించి మనకు మాదిరి ఉంచారు. ఆ మాదిరిని మనం అనుసరించాలి, ఆ విశ్వాసమును మనం అనుకరించాలి.

Contd...page 10



# దేవుని దర్శనం

నాచారం పోస్టాఫీసులో ఒక ఆసక్తికరమైన సంభాషణ జరిగింది. ఆ రోజు నా పని ముగించుకున్న తరువాత పోస్ట్‌మాన్‌కు నా దగ్గర ఉన్న సువార్త కరపత్రిక ఇచ్చాను.

"నిర్ధిష్టంగా చెప్పాలంటే నేను దేవుని నమ్మడం మానేశాను" అని ఖచ్చితమైన స్వరంతో అన్నాడు.

"సరే కారణం తెలుసుకోవచ్చా" కూల్‌గా అడిగాను.

"నేను దేవుణ్ని రెండు కోర్కెలు అడిగాను, కాని ఆయన తీర్చలేదు'' అన్నాడు. అప్పటి నుండి దేవుణ్ని నమ్మడం మానేశాను అన్నాడు. నేను వెంటనే స్పందించాను. చూడండి పోస్ట్‌మాన్ గారు నా రెండేళ్ళ కుమార్తె స్వీట్లు అని భ్రమపడి ఎర్రగా కనిపించిన ఎలుకల మందు అడిగితే నేనివ్వను. అది ప్రమాదం అని గ్రహించే వయస్సు తనది కాదు. తను అనుకున్నట్లు ఎర్రనివన్నీ స్వీట్లు కాదు అన్నాను. మనలో చాలా మంది ఇలానే భావిస్తారు. దేవుడు అంటే మన కోరికలు తీర్చేవాడు అని.

లేఖనాల్లో మనం గమనిస్తే మనకు తెలిసే వాస్తవం ఏమిటంటే మన జీవితం దేవుని కోర్కెలను, ప్రణాళికలను నెరవేర్చుట కొరకే అని గ్రహిస్తాము.

దేవుని ప్రణాళికలో నోవహు బ్రతకాలి. అతని ద్వారా భూమి యంతట వారి సంతతి విస్తరింపబడాలి. ఆ కారణాన దేవుడు నోవహును ఓడను నిర్మించమని చెప్పాడు.

ఓడ నిర్మాణం అనేది నోవహు ఆలోచన కాదు. అయితే దేవుని ప్రణాళికను బట్టి నోవహు దానిని పొందాడు.

'దర్శనం' అనేది మన ఇష్టం వచ్చినట్లు అనుకునేది కాదు గానీ దేవుని నుండి వచ్చేది.

దేవుడు చెప్పినది సంపూర్ణంగా విధేయత చూపి నెరవేర్చెను. నోవహు అట్లు చేసెను, దేవుడు అతని కాజ్ఞాపించిన యావత్తు చేసెను. (ఆది 6:22)

ఆయన ఏమి చెప్పెనో అది గ్రహించి నెరవేర్చుటయే గొప్ప దర్శనం. నోవహు దేవునితో నడిచెను. దేవుని చిత్తము/పని చేసి ధన్యుడయ్యెను. ప్రియమైన సహోదరుడా/ సోదరీ మరి నీవు ఆయన సంకల్పమును తెలుసుకొని ఆ ప్రకారమైన దర్శనం పొందావా? ప్రశ్నించుకుని, పరిశీలించుకుందాము.

అప్పుడు యెహోవా ''నేను సృజించిన నరులను, నరులతో కూడ జంతువులను, పురుగుల ను, ఆకాశ పక్ష్యాదులను భూమి మీద నుండి తుడిచి వేయుదును, ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను. అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడయెను." (ఆది కా॥ 6:78). నోవహు నీతి పరుడును తన తరములో నిదారహితుడునైయుండెను. నోవహు దేవునితో కూడ నడచినవాడు. (ఆది 6:9)

దేవుడు నోవహుతో – సమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చియున్నది, ఇదిగో వారిని భూమితో కూడా నాశనము చేయుదును. చితిసారకపు మ్రానుతో నీ కొరకు ఓడను చేసికొనుము. (ఆది 6:13,14).

× × × ×

"ఆ దినములలో మోషే పెద్దవాడై తన జనుల యొద్దకు పోయి వారి భారములను చూచెను.'

అయితే దర్శనం దేవుని నుండి వచ్చేది దీనిని మన స్వంత విధానాలలో నెరవేర్చలేము, కూడదు అని మోషే జీవితం ద్వారా మనకు తెలుస్తుంది. అతడు తన ప్రజలను రక్షించాలనే ఆతృతతో ఐగుప్తీయుని చంపెను, తత్ఫలితంగా మిద్యాను దేశమునకు పారిపోవలసి

వచ్చింది.

దేవుని దర్శనం పొందడం ఒక ఎత్తు, ఆ పనిని ఆయన చిత్తానుసారంగా చేయడం అనేది మరొక ఎత్తు, రెండూ ప్రాముఖ్యమైనవి. మోషే సరైన దర్శనం ఉంది కాని దేవుని సమయంలో దేవుని విధానంలో స్పందించలేదు గనుక వైఫల్యం పొందాడు.

"అలాగున అనేక దినములు జరిగిన మీదట ఐగుప్తురాజు చనిపోయెను. ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులను బట్టి వారు పెట్టిన మొర దేవుని యొద్దకు చేరెను." (నిర్గమ 2:23)

దేవుడు తగిన సమయంలో మోషేను దర్శించెను. "ఒక పొద నడిమిని అగ్నిజ్వాలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్షమాయెను" (నిర్గమ 3:2)

దేవుడు మోషేకు అతను చేయవలసిన పని చెప్పెను "కాగా రమ్ము, నిన్ను ఫరో యొద్దకు పంపెదను, ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను." (నిర్గమ 3:2)

సరైన సమయంలో దేవుడు మోషేకు ప్రత్యక్షత ఇచ్చి బలపరచెను. మనం దేవుని దర్శనం ఆయన నుండి పొంది ఆయన చిత్తానుసారంగా నెరవేర్చాలి. అందుకే ఆపోస్తలుడైన పౌలు కూడా దేవుని సంకల్పాన్ని, చిత్తాన్ని గ్రహించినవాడై తన దర్శనం నెరవేర్చుటకే ముందుకు సాగుచున్నానని చెప్పెను.

"నేను దేని నిమిత్తము క్రీస్తు యేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరిగెత్తుచున్నాను." (ఫిలిప్పీ 3:12)

అందుచేత దర్శనం, పని అనేది మనది కాదు దేవునిది. అది ఆయన నుండి పొంది, ఆ దర్శనం నెరవేర్చుటకే మనం సాగిపోవాలి.

క్రిష్టొఫర్ రైట్ మాటల్లో చెప్పాలంటే పరిచర్య మనది కాదు, దేవునిది. ప్రాథమికంగా దేవుని పని అనే వాస్తవంలో నుండి ప్రవహించే ప్రవాహంలోని మనం చేసే ప్రతి పని, సేవ ఇమిడియున్నాయి.

ఇంకా సరళంగా చెప్పాలంటే ఈ ప్రపంచంలో తన సంఘానికి ఏదో ఒక సేవ/ పరిచర్య ఇవ్వడం కాదు కాని తన పరిచర్య కోసం ఈ ప్రపంచంలో సంఘం ఉంటే, పరిచర్య సంఘం కోసం లేదు గాని, దేవుని పరిచర్య కోసం సంఘం ఉంది.

గనుక ఆయన ప్రణాళికలు ఎరిగి జీవించడమే దేవుని దర్శనము.

మరి నీవు దేవుని దర్శనం కలిగి ఆయన పనిలో ఉన్నావా ?

చాలా మంది నీ దర్శనం ఏమిటి ? అని అడుగుతుంటారు. మరికొందరు నీకంటూ ఒక దర్శనం ఉండాలి అంటారు. ఈ కారణాన ప్రతి ఒక్కరు ఏదో ఒక చర్చినో లేక సంస్థనో ప్రారంభిస్తారు.

దైవికమైన లేఖనానుసారమైన ధృక్పధం కాదు గానీ, విశ్వవ్యాప్తమైన దేవుని పరిచర్యలో, ఆయన దర్శనంలో నీ పాలు/ భాగం గుర్తించి సేవ చేయడమే దర్శనం.

మరి ఆ దర్శనం నీకున్నదా ?

**– సహో. రాజేష్ దాసరి,**

**స్టాఫ్, వరంగల్**

Contd...from page 8

మనం ఈ లోకంలో జీవిస్తున్నప్పుడు దేవునికి భయపడుతూ దేవుని ఘనపరుస్తూ అప్రమత్తముగా జీవించాలి. విలువలు కలిగిన జీవితాన్ని జీవించాలి. అదే విధముగా పరిచర్యలో కూడా మన పితరులు మనకు మాదిరిగా ఉంచిన సేవా జీవితమును అనుసరించాలి. నేను క్రీస్తును పోలినడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడచుకొనుడి. దర్శనమును స్వతంత్రించుకొని పరిచర్య చేసినపుడు మన ముందు తరాలకు మన మాదిరి ఉంచగలము.

**దర్శనాన్ని స్వతంత్రించుకొని రాబోవు తరాలకు మాదిరి ఉంచుటకు కొన్ని సూచనలు :**

- విద్యార్థుల మధ్య ప్రారంభించబడి, కొనసాగుతున్న ఈ పరిచర్యను సొంతం చేసుకొని, అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. అందుకోసం 'దర్శనం' శీర్షికగా కలిగిన బైబిల్ స్టడీస్‌ను మన ఇయు ఇజిఎఫ్‌లలో కలిగి ఉండాలి.
- ఆత్మీయముగా యువ విద్యార్థులను బలపరచుట ద్వారా వారు తాము చేస్తున్న దేవుని పనిని తమ తరువాత తరమునకు అప్పగిస్తారు.
- పరిచర్యను తమ తరువాతి తరము వారికి అందించునట్లు భారమును పెంపొందించుట
- మెంటరింగ్ ప్రక్రియను మన జీవితములలో కలిగి ఉండుట, ప్రయోగాత్మకముగా దానిని కొనసాగించుట అవసరం. విద్యార్థులు, విద్యార్థులను (SMS) గ్రాడ్యుయేట్లు, విద్యార్థులను (GMS) సీనియర్ గ్రాడ్యుయేట్లు, జూనియర్ గ్రాడ్యుయేట్లను, కుటుంబాలు కుటుంబాలను మెంటర్ చేయాలి.
- సేవా నాయకత్వమును పెంపొందిచుట
- మన మధ్య ఉన్న మాదిరి జీవితాలను అనుసరించుట
- సమాజములో, పరిచర్యలో మాదిరి జీవితాన్ని కలిగియుండుట
- విద్యార్థులు పరిచర్యలో సమర్పణతో పాల్గొనునట్లు ప్రోత్సాహించుట
- త్యాగపూరితమైన మన పూర్వికుల జీవితాలను మనకు మాదిరిగా ఉంచుకొనుట.

దేవుడు మన పూర్వీకులకిచ్చిన దర్శనాన్ని మనం స్వతంత్రించుకొని పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో మన రాబోవు తరాలకు మనం అందిద్దాము. ఇది దేవుడు మనకిచ్చిన బాధ్యత, భారము, అధికృత.

**– సహో. ఎ.జె. ఆనంద్ రాజు**

**ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, యు.ఇ.యస్.ఐ – టి.యస్.**



నా ప్రశ్న

**1. ‘దర్శనము’ అనే పదాన్ని ఒక ఇయు విద్యార్థిగా ఎలా అర్థం చేసుకోవాలి? దానిని నేను ఎలా అన్వయించుకోవాలి?**

దేవుడు నిన్ను ఏమి చేయాలని కోరుకొనుచున్నాడు, లేక నీ హృదయంలో ఒక పని పట్ల ఉంచిన భారాన్ని దర్శనమని నిర్వచించవచ్చు. ఇయు విద్యార్థి యుఇయస్ఐ నందు ఒక సభ్యుడు. ఒక ఇయు విద్యార్థిగా యుఇయస్ఐ దర్శనమును నీ యొక్క దర్శనముగా చేసుకొని ఈ ఉద్యమములో ఒక భాగమై పోవాలి.

**2. దర్శనం ఇవ్వబడిందా? సొంతం చేసుకోబడిందా? తేడా ఏమిటి ?**

దేవుడు తన దర్శనాన్ని యిచ్చాడు అది మనం తీసుకున్నాము. దేనినైతే పొందామో (తీసుకున్నామో) దానిని సొంతం చేసుకోవాలి. అపోస్తలుల కార్యములు గ్రంథం 10వ అధ్యాయములో పేతురు ప్రార్థించుచుండగా దేవుడు తన దర్శనమును యిచ్చాడు దానికి పేతురు లోబడ్డాడు. సొంతం చేసుకొనుట లోబడుట ద్వారా వస్తుంది. లోబడుట అనునది లేకుండా దర్శనం అసంపూర్ణమైనది. దేవుడు ప్రొ. ఇనాక్ గారికి నశించిపోతున్న విద్యార్థులు రక్షింపబడాలనే దర్శనం ఇచ్చాడు. దానిని మనం సొంతం చేసుకోవాలి.

**3. పరిచర్యను సొంతం చేసుకోవడంలో దర్శనాన్ని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?**

ఒక పరిచర్యలో నీవు పాలిభాగస్తుడవయినపుడు, ఆ పరిచర్య గురించి తెలుసుకోకుండా దానిని సొంతం చేసుకొనలేవు. అదే విధముగా దర్శనమును అర్థం చేసుకోకుండా సొంతం చేసుకోవడం వీలు కాని పని. నశించిపోతున్న కళాశాల విద్యార్థులను క్రీస్తు సువార్త ద్వారా సంధించి వారిని రక్షణ లోనికి నడిపించడం అనేది దేవుడు ప్రొ. ఈనాక్ గారికిచ్చిన దర్శనం. దానిని అర్థం చేసుకున్న మనం దానిని మన జీవితంలోనికి తెచ్చుకోవాలి లేదా సొంతం చేసుకోవాలి.

**4. ‘దర్శనం’ ను కొనసాగించుటలో వచ్చు ఆటంకములు ఏవి? మన ప్రాధాన్యతలను ఎలా సరిచూసుకోవాలి?**

సంపూర్ణముగా దేవుని పిలుపుకు లోబడకుండుట, అవిశ్వాసము, దేవునిపై అన్నీ పరిస్థితులలో ప్రాముఖ్యముగా కఠిన పరిస్థితులలో, కష్ట పరిస్థితులలో దేవునిపై ఆధారపడకుండుట. అన్నీ చేయుటకు, అన్నిటి పాలొందుటకు యిష్టపడుట. ఈ పరిస్థితులలో ప్రాధాన్యతలను గూర్చి ఆలోచించాలి. నీకు నీ పాత్రను గూర్చిన అవగాహన స్పష్టముగా ఉన్నపుడు ప్రాధాన్యతలు కూడా దానికి తగినట్లుగా ఏర్పరచుకుంటావు.

**5. ఒక గ్రాడ్యుయేట్‌గా యితర పరిచర్యలలో పాల్గొంటున్నప్పుడు మనకున్న ‘దర్శనం’ విషయంలో మన వైఖరి ఎలా ఉండాలి.?**

దేవుడు నిన్ను తన పరిచర్యకు పిలిచాడని, యుఇయస్ఐ దర్శనమును నీకిచ్చాడని నీవు తెలుసుకున్నప్పుడు విద్యార్థి పరిచర్య నీ మొదటి ప్రాధాన్యత కావాలి. ఇతర పరిచర్యలలో పాల్గొంటున్నపుడు నీ పరిధిని నీవు ఖచ్చితంగా తెలుసుకోవాలి. ఒకేసారి రెండు దర్శనములు మనం కలిగి ఉండలేము. దేవుడు కూడా నిన్ను ఒకేసారి అనేక పరిచర్యలకు పిలవడు.

**– సహో. దయానందబాబు**
సికింద్రాబాద్.




# Take a Free Ride
# It's on US!




## "We Believe in God"

THEOLOGY ONLINE

REGISTER NOW

## HTTPS://THEON.IN

PROVIDING PRACTICALLY RELEVANT ONLINE THEOLOGICAL EDUCATION

Contact: +91 819 701 3217 / admin@theon.in

# స్టూడెంట్ బైబిల్ స్టడీ

జోసఫ్ అభిషేకరావు గారు “ఆంధ్రప్రదేశ్‌ను నాకివ్వు లేకపోతే నేను చనిపోతాను” అని దేవుని సన్నిధిలో చేసిన ప్రార్థన పరిచర్యపట్ల ఆయనకున్న తృష్ణ మరియు ఎంతగా దేవుని పనిని తన సొంతం చేసుకున్నారో తెలియజేస్తుంది. ఆయన తన సొంత జీవితం కంటే పరిచర్యను సొంతం చేసుకున్నారు. దేవుని వాక్యంలో ఎందరో దేవుని సేవకులు తమ జీవితం కంటే దేవుని పనిని సొంతం చేసుకున్నట్లు చూస్తాము. అలాంటివారిలో పూర్తిగా తన దేవునికి తనను తాను సమర్పించుకున్న నెహెమ్యా ఒకడు, దేవుని పనిని సొంతం చేసుకున్న నెహెమ్యాను చూస్తూ మనవైపు కూడా చూద్దాం.

వాక్యభాగం: నెహెమ్యా మొదటి అధ్యాయము
కాలము: క్రీ.పూ. 445–432
మూలవాక్యము: 6:15,16
నెహెమ్యా: అర్తహషస్త రాజు వద్ద గిన్నె అందించే వ్యక్తి. రెండు పర్యాయములు యూదయ ప్రాంతానికి గవర్నర్‌గా నియమించబడ్డాడు.
మొదటి అధ్యాయములోని 4 ప్రాముఖ్యమైన విషయాలు
– నెహెమ్యా తపన (Passion): దేవుని పట్టణం కోసం, దేవుని ప్రజల కోసం కన్నీరు
– నెహెమ్యా ప్రార్థన (Prayer): ఉపవాసము, దు:ఖముతో విజ్ఞాపన
– నెహెమ్యా ప్రణాళిక (Plan): ముందస్తు యోచనతో రాజు వద్ద అనుమతి
– నెహెమ్యా సిద్ధపాటు, పాల్గొనుట (Preparation): దేవుడు మార్గము సరాళము చేయగా పనిని ప్రారంభించుట

**చర్చించుటకు కొన్ని ప్రశ్నలు :-**

1. సహోదరులు వార్త తీసుకురాగా నెహెమ్యా దు:ఖించుటకు కారణం ఏమి ? (1–4వ)
– సహోదరులు తెచ్చిన వార్తకు స్పందన
– నిన్ను ఇటీవల కలవర పెట్టిన వార్త ఏదైనా ఉందా?
2. రాజుకంటే దేవుని వద్దకు ముందు నెహెమ్యా వెళ్ళుటకు కారణం ఏమి? దేవుని ఏ విధంగా సంబోధించాడు? (వ 4–5)
– సమస్యను పరిష్కరించేది రాజా ? రాజులకు రాజా?
– సమస్యల మధ్య దేవుని మనం ఎలా చూస్తాము ?
3. నెహెమ్యా యొక్క విజ్ఞాపన ప్రార్థనలో మనం ఏ విషయాలు గ్రహిస్తాము? (వ 6–7, 8–9)
– క్షమాపణా అవసరత ఏమిటి ?
– దేవుని వాగ్దానాలను గుర్తు చేసుకోవలసిన అవసరం ఏమిటి ?
– ప్రస్తుత మన ప్రార్థన ఎలా ఉంది ?
4. సరియైన ప్రణాళిక, పరిచర్య, కుటుంబం, ఉద్యోగమును సమతౌల్య పరచుకొనుట యొక్క అవసరం ఏమి ? (వ 1:11, 2:5–6)
5. నశించిపోయే ఆత్మలు, వస్తువుల మధ్య విశ్వాసుల ప్రస్తుత స్పందన, ఆసక్తి ఎలా ఉంది?మత్తయి 9:36, అ.కా. 17:16
6. నెహెమ్యా పరిచర్య (దేవుని పనిలో)లో పాల్గొనుటను చర్చించండి ? (ప్రార్థన – పని – త్యాగము)
7. పరిచర్యను సొంతం చేసుకోవడంలో మనం త్యాగం చేయవలసినవి ఏవి ?

– సహో. ప్రభాకర్,
స్టాఫ్, సంగారెడ్డి



WELCOME
to our
*New Staff*



PROFILE
Name : Rajkumar Koralla
Qualifications : B.pharmacy
Hobbies: Reading books, listening songs,
Strengths:
-Easily mingle with anybody,
-Patience
I Like:
Dishes: Fish broth and fry
Places: Islands and valley contained mountains

PROFILE
Name : Sridhar Lingampelli
Qualifications : M. Sc, Diploma in Marketing
Hobbies: Cooking, Writings on contemporary issues, Reading
Strengths: -Good communication with others
-Counselling
I Like :
Dishes: Gongura chicken, Masala Vankaya
Places: Bihar and kuwait.



# సెప్టెంబర్ ప్రార్థనాంశాలు

**"మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోక మందున్న నా తండ్రి వలన వారికి దొరుకునని మీతో చెప్పుచున్నాను" - యేసుక్రీస్తు**

**ఈస్ట్ తెలంగాణ**
రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. రామకృష్ణ
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఖమ్మం – సహో॥ దయాకర్
వరంగల్ – సహో॥ అనీల్
స్టాఫ్ కోఆర్డినేటర్ – సహో. యల్. శ్రీధర్,ఖమ్మం
స్టాఫ్ – సహో॥ రాజేష్ దాసరి
గ్రాడ్యుయేట్ హెల్పర్ – సహో॥ ఆర్. రోహిన్

**వరంగల్ :**

ఈ నెలలో జరిగిన ప్రోగ్రామ్స్ అన్నిటిని బట్టి స్తుతించండి.

స్టాఫ్ కుటుంబం బ్రదర్ రాజేష్, జ్యోతి ల ఆత్మీయ జీవితం, ఆరోగ్యం, వారి బిడ్డల నిమిత్తం, గ్రాడ్యుయేట్ హెల్పర్ బ్రదర్ రోహన్ ఆరోగ్యం, ప్రయాణాల కొరకు, గాస్పల్ ఈవెనింగ్స్, పరిచర్యలో విద్యార్థులు ఇన్వాల్వ్ అగునట్లు, ఇసి క్యాంప్ స్పీకర్స్ బ్రదర్ సుకుమార్, బ్రదర్ రాజేష్ కొరకు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, కమిటీ మెంబర్ల ఆత్మీయ ఎదుగుదల, మైక్రో ప్రేయర్ సెల్స్, నీట్, కెయు కాలేజీల కొరకై, వాగ్దేవి, ఎస్ ఆర్ జయముఖి, బాలాజీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీల కొరకు, గర్ల్స్ ఇసి క్యాంప్, పింగళి కాలేజీ, ఇజియఫ్ కుటంబాల ఆత్మీయ జీవితం, జాబ్స్ మరియు ప్రయాణాల కొరకు, సీనియర్ గ్రాడ్యుయేట్ కుటుంబం బ్రదర్ వేణు మరియు ప్రశాంతిల నిమిత్తం ప్రార్థించండి.

**సత్తుపల్లి :**

బ్ర॥ నరసింహ క్రొత్తగా ఇజియఫ్‌లో ఈ సంవత్సరం యాడ్ అయినందుకు, బ్రదర్ అంకారావు, రాజా, జయకర్, రవికి దేవుడిచ్చిన స్వస్థతను బట్టి స్తుతించండి.

ఈ సంవత్సరం గ్రాడ్యుయేట్స్ అందరు వారి ఉద్యోగ స్థలాలలో మరియు మినిస్ట్రీలో చొరవ తీసుకొనేలాగా, ఇబియస్ మరియు బిబియస్‌లు ప్రారంభించేలాగా, సహో. సునీత యొక్క ఆరోగ్యం కోసం, పోటీ పరీక్షలు సిద్ధపడుతున్న వారి కోసం, స్టాఫ్ కో ఆర్డినేటర్ ప్రయాణం, ఆరోగ్యం, పరిచర్య నిమిత్తం, ఈ సంవత్సర ప్రణాళిక నిమిత్తం ప్రార్థించండి.

**ఖమ్మం :**

లేడి గ్రాడ్యుయేట్స్ ఇన్వాల్వ్‌మెంట్, మినిస్ట్రీ నిమిత్తం, సహో. సంజీవరావు గారి పెళ్ళి నిమిత్తం, విద్యార్థులంత వారి హాస్టల్స్‌లో సాక్ష్యం లేవనెత్తులాగా, సహో. సురేష్ జాబ్ నిమిత్తం, సహో. ఉమా డిగ్రీ లెక్చరర్ కొరకు సిద్ధపాటు నిమిత్తం గర్ల్స్ ఇవాంజిలిస్టిక్ క్యాంప్ సెప్టెంబర్ – 1,3 తారీఖులలో జరుగనుంది. బాయ్స్ ఇవాంజిలిస్టిక్ క్యాంపు (సెప్టెంబర్ 7,9) నిమిత్తం ప్రార్థించండి.

**పాల్వంచ :**

గర్ల్స్ మినిస్ట్రీ, లేడి గ్రాడ్యుయేట్ల చొరవ, అవుట్‌రీచ్ సెంటర్స్‌గా ఉన్న ఇల్లందు, కొత్తగూడెం, కిన్నెరసాని కోసం, విద్యార్థుల చదువులు, ప్రిపరేషన్, వచ్చే దినాలలో ఫలవంతమైన పరిచర్య, ఇజియఫ్, బిబియస్ క్రమంగా జరుగులాగున ప్రార్థించండి.

**అశ్వారావుపేట :**

అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కోసం, 1:3 క్రమంగా జరుగుటకు, కళాశాలలను రీచ్ అయ్యేలాగున, విద్యార్థుల చదువు, సాక్ష్యం, గ్రాడ్యుయేట్స్ చొరవ, ఈ సంవత్సరంలో వేసిన ప్రణాళిక సక్రమంగా

జరుగులాగున ప్రార్థించండి.

**ఇల్లందు :**

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థులు, మరియు గ్రాడ్యుయేట్లు UESI దర్శనం కలిగి పనిచేయులాగున, ఇల్లందు మరియు మణుగూరులో బైబిల్ స్టడీస్ ప్రారంభించులాగున ప్రార్థించండి.

**సారపాక :**

బ్రదర్ జోయల్ హాస్పిటల్, పరిచర్య, కుటుంబం, సహో. ప్రసాద్ పెళ్ళి, తిరిగి ఇజియఫ్ ప్రారంభించుటకు, విద్యార్థుల చదువు, భవిష్యత్తు కోసం ప్రార్థించండి.

**కారెపల్లి :**

ఇబియస్, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, విద్యార్థులు, మరియు గ్రాడ్యుయేట్ల ఆత్మీయ జీవితం కోసం, గ్రాడ్యుయేట్ల ఉద్యోగం, కుటుంబం కోసం ప్రార్థించండి.

**భద్రాచలం :**

గత సంవత్సరం జరిగిన పరిచర్య, క్రమంగా జరిగిన బైబిల్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్ మరియు విద్యార్థులకు ఇచ్చిన ఆరోగ్యం కోసం స్థుతించండి.

డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సహో. దయాకర్ ఆరోగ్యం, పరిచర్య, గ్రాడ్యుయేట్ల కుటుంబాలు, మరియు ఉద్యోగాల కోసం, సహోదరి. క్రిష్‌నోవా వివాహం మరియు ఉద్యోగం నిమిత్తం, ఈ సంవత్సరం వేసిన ప్రణాళిక సక్రమంగా జరుగులాగున ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ సునీల్ సుభాస్కర్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
నిజామాబాద్ – సహో॥ జి. మహారాజ్
మెదక్ – సహో॥ నరేందర్
స్టాఫ్ – సహో॥ కె. రవి కుమార్, కామారెడ్డి
సహో॥ సి.హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**బోధన్ :**

క్రమంగా జరుగుచున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ అర్థవంతముగా జరుగునట్లు, ఎంపిసి ల కొరకు, ఇజిఎఫ్ మంత్లీ గివింగ్ రూ 4,000/– నిమిత్తం ప్రార్థించండి.

**కామారెడ్డి :**

క్రమంగా జరుగుచున్న ఇబియస్, బిబియస్‌లు, ఇయు, ఇజియఫ్ కుటుంబాల ఆరోగ్యం, స్టాఫ్ కుటుంబం ఆరోగ్యం మరియు ప్రయాణాలు, సిస్టర్ శైలజకు నల్గొండ లో వచ్చిన బిఎడ్ సీట్ బట్టి స్తుతించండి.

అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కొరకు, విద్యార్థులు స్టడీస్ లో ఎక్సెల్ అగునట్లు, ఇసి క్యాంప్ నిమిత్తం, ఉప్పల్వాయి బిక్నూర్ నందలి విద్యార్థుల మధ్య పరిచర్య కోసం ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు :**

యుఇఎస్ఐ, యుఇఎస్ఐ – టియస్ మరియు మిషన్స్ కు రెగ్యులర్ గా కాంట్రిబ్యూట్ చేయగలగుటకు, ఇవాంజలిస్టిక్ క్యాంప్ మరియు ఫెలోషిప్ రిట్రీట్, బ్రదర్ రామసుబ్బన్నకు (డిఇఓ) ప్రమోషన్, సిస్టర్ పార్వతి పోస్టల్ జాబ్, బ్రదర్ సుదర్శన్ పిహెచ్.డి ఎంట్రన్స్ క్వాలిఫై అగుటను బట్టి స్తుతించండి.

ఇ–క్యాంప్ కు అటెండ్ అయిన స్టూడెంట్స్ స్టెబిలైజ్ అగునట్లు, ఇయు మరియు ఇజియఫ్ బైబిల్ స్టడీస్, విద్యార్థుల స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుదల, ఇజియఫ్ సభ్యుల ఆత్మీయ జీవితం, వారి పిల్లల చదువు మరియు రక్షణ, పరిచర్యలో విద్యార్థుల చొరవ, రెగ్యులర్ ఎం.పి.సి మరియు ఓపెన్ హోమ్ ల కొరకు, బ్రదర్ రాజు వివాహం, నవంబర్ 24 న జరుగు బ్రదర్ బుజ్జి బాబు వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**మెదక్ :**

జరిగిన ఇ–క్యాంప్ బట్టి స్తుతించండి.

ఇ–క్యాంప్ కు అటెండ్ అయిన స్టూడెంట్స్ ఫాలో అప్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ వెంకట రత్నం హెల్త్ రికవరీ (హార్ట్ ప్రాబ్లం), బ్రదర్ సైదా వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**తెలంగాణా యూనివర్సిటీ :**

బ్రదర్ వెంకటేష్ మరియు బ్రదర్ సూర్య ప్రకాష్ లకు వచ్చిన ఎం.యస్సీ సీట్ కొరకు స్తుతించండి.

ఇయు కమిటీ ప్రారంభించుటకు, వార్షిక ప్రణాళిక కలిగివుండునట్లు, క్రమంగా మరియు అర్థవంతంగా బైబిల్ స్టడీస్, గర్ల్స్ ఇబియస్ మరియు డైలీ ప్రేయర్స్, పర్సనల్ ఇవాంజిలిజం చేయునట్లు, స్టేట్ కు రెగ్యులర్ గా కాంట్రిబ్యూట్ చేయునట్లు ప్రార్థించండి.

**ఎల్లారెడ్డి :**

నూతన స్టూడెంట్స్ కాంటాక్ట్ కొరకు, క్రమమైన మరియు అర్థవంతమైన ఇబియస్ కొరకు, బ్రదర్ రాజేశ్వర్ కుమార్తె క్రిస్మ కాలి గాయం నుండి త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించండి.

**ఆర్మూరు :**

9 మంది గ్రాడ్యుయేట్లు మరియు ముగ్గురు విద్యార్థులతో విజయవంతంగా ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించుటను బట్టి స్తుతించండి.

నూతన స్టూడెంట్స్ కాంటాక్ట్స్, పరిచర్యలో గ్రాడ్యుయేట్ల చొరవ, పూర్తి కాల సేవకై పిలుపు కలిగిన బ్రదర్ శ్యాం దేవుని చిత్తానికి విధేయత చూపునట్లు, గర్ల్స్ బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభించునట్లు, ఫోకస్ ఏరియా అయిన ఆర్మూరు పరిచర్యను బలపరచుటలో డిస్ట్రిక్ట్ కమిటీకి దేవుని నడిపింపు కొరకు, నూతన గ్రాడ్యుయేట్లు మరియు ఓపెన్ - హోమ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**నవీపేట :**

ఇబియస్ దేవునికి మహిమకరముగా జరిగినందుకు, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల లో దేవుడు డోర్స్ ఓపెన్ చేసినందుకు స్తుతించండి.

ఆగస్ట్ 19న జరిగే 2వ ఇబియస్ కు సిద్ధపర్చిన స్టూడెంట్స్ అందరూ వచ్చుటకు, బ్రదర్ సుమన్ కు డి.యస్.సి ఫైనల్ లిస్ట్ లో జాబ్ వచ్చులకు, ఇసికి కనీసం 6 మంది స్టూడెంట్స్ ను పంపుటకు, సీనియర్ స్టూడెంట్స్ విద్యార్థి దర్శనం తో పనిచేయుట కోసం, ప్రతి ఒక్కరు అర్థవంతమైన క్వయిట్ టైం, పరిశుద్ధ జీవితం కలిగి ఉండునట్లు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ - సహో॥ జీవరత్నం
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఆదిలాబాద్ - సహో॥ లూథర్ కింగ్
కరీంనగర్ - సహో॥ శ్రీనివాస రావు
స్టాఫ్ - సహో॥, ఎన్. మోహన్, కరీంనగర్
సహో॥ బి. చంద్రం, ఆదిలాబాద్

**సిరిసిల్ల (తాడూరు) :**

ఈ క్యాంప్ కు హాజరైన 8 మంది విద్యార్థుల కోసం స్తుతించండి.

నూతనంగా రక్షించబడిన విద్యార్థులు ప్రభువులో ఎదుగునట్లు, వారికి బిబియస్ ఆరంభించుట, బ్రదర్ బాబు, సిస్టర్ ఆరాధన, సిస్టర్ ప్రియాంక వీఆర్వో ఎగ్జామ్స్ కొరకు, సిస్టర్ దీప వాళ్ల అమ్మగారి సంపూర్ణ ఆరోగ్యం, ఈజీఎఫ్ క్రమంగా జరుగునట్లుగా, సిస్టర్ కృప డీఎడ్ ఎగ్జామ్స్, బ్రదర్ జాన్ మార్క్ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రార్థించండి.

**చెన్నూరు :**

దేవుని కృప వలన పర్సనల్ ఇవాంజలిజం, గాస్పల్ ఈవెనింగ్ నిర్వహించుటను బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్ కి అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్, ఇయు, ఇజియఫ్ ల రెగ్యులర్ గాదరింగ్, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, ఎంపిసి సెల్స్, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్, బ్రదర్ శ్యాం త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ -
సహో॥ బి. ఎన్. శ్రీనివాస రావు
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
హైదరాబాద్ - సహో॥ వై. సత్యవేలు
రంగారెడ్డి - సహో॥ శ్రీకాంత్
స్టాఫ్ - సహో॥ కె. గాబ్రియేల్, హైదరాబాద్
సహో॥ జి. సందీప్, రంగారెడ్డి
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ కె. రాజ్ కుమార్,
స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి.ఎలిజబెత్‌సోలోమోన్
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహోదరి. స్వప్న,క్రాంతికిరన్ హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్-సహో॥ కృపారావు, రంగారెడ్డి

**సనత్ నగర్ :**

జరిగిన గాస్పల్ ఈవినింగ్, టెస్టిమోనిరిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

నూతనంగా చేర్చబడిన విద్యార్థుల ఫాలోఅప్, నేచర్ క్యూర్ ఇ.బి.యస్. క్రమంగా జరుగుటకు, గర్ల్స్ ఇ.బి.యస్. ప్రారంభించుటకు, మైక్రో ప్రేయర్ సెల్స్, ప్రేయర్‌వాక్స్, సహో.విశాల్‌రాజ్ తల్లి ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం కోసం ప్రార్థించండి.

**ఇబ్రహీంపట్నం :**

ఇయు, ఇజిఎఫ్ కమిటీల ఏర్పాటు నిమిత్తం, ఆగష్టు 15న జరిగిన బిలీవర్స్ రిట్రీటు నిమిత్తం స్తుతించండి.

విద్యార్థి చొరవ కోసం, సౌత్ సూడాన్ విద్యార్థుల ఆత్మీయ, ఆర్థిక అవసరాల కోసం, సహోదరి కన్నీ అపెండిక్స్ ఆపరేషన్ నిమిత్తం, యం.పి.సి., ఇబియస్, ఇసి క్యాంపుల కోసం విద్యార్థుల, గ్రాడ్యుయేట్ల ఆత్మీయ జీవితాల కోసం ప్రార్థించండి.

**తార్నాక :**

అర్బన్ మినిస్ట్రీ ఓరియంటేషన్ ప్రోగ్రాంకు అటెండ్ అయిన వారి నిమిత్తం స్తుతించండి.

ఇయు వార్షిక ప్రణాళిక కొనసాగించుటకు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, GRIET విద్యార్థుల ఫాలోఅప్, సుచిత్ర, హబ్సిగూడలో ఇ.బైబిల్ స్టడీస్

ప్రారంభించునట్లు, విద్యార్థులు వ్రాయుచున్న పరీక్షల కోసం, సింగిల్ గ్రాడ్యుయేట్ల కేరీర్కై, పోటీ పరీక్షల కోసం ప్రార్థించండి.

**ఐడిపిల్ జోన్ :**

సూరారం గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ రిసోర్స్ పర్సన్స్ కోసం, దర్శనం కలిగి పని చేయుటకు, యం.పి.సి. ప్రణాళిక కోసం సహోదరి డాలీ కెరీర్ కోసం, సహోదరి పుణ్య జాబ్ కోసం, ఇ.క్యాంప్ సిద్ధపాటు కోసం, ఇ.క్యాంపుకు 21 మంది విద్యార్థినులు హాజరగునట్లు ప్రార్థించండి.

**వికారాబాద్ :**

వికారాబాద్ లో 25.07.18 న జరిగిన గాస్పల్ ఈవెనింగ్-1 కు కొత్తగా అటెండ్ అయిన 24 మంది స్టూడెంట్స్ బట్టి, కొంపల్లి లో 03.08.18 జరిగిన గాస్పల్ ఈవెనింగ్-2 కొత్తగా అటెండ్ అయిన 41 మంది స్టూడెంట్స్ బట్టి, మినిస్ట్రీలో గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ ఇన్వాల్వమెంట్ ని బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్స్ 1 2 కి అటెండ్ అయిన వారిని ఫాలో అప్ చక్కగా చేయుట, గాస్పల్ ఈవెనింగ్ గర్ల్స్ మధ్య ఒకటి కలిగి ఉండుట కోసం, గాస్పల్ ఈవెనింగ్స్ కి అటెండ్ అయినవారి కొరకు ఈ నెలలో జరుగబోవు వన్డే రిట్రీట్ కోసం ప్రార్థించండి.

**నాచారం :**

విజయవంతంగా జరిగిన గాస్పెల్ ఈవెనింగ్-1 కు 12 మంది అటెండ్ అయినందులకు, దుర్గ నగర్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగుటను బట్టి స్తుతించండి.

గాస్పెల్ ఈవెనింగ్-1 ఫాలో అప్ కొరకు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ మిగిలిన గాస్పెల్ ఈవెనింగ్స్ స్పీకర్స్ ప్రిపరేషన్, వాతావరణం, గర్ల్స్ హాస్టల్ అనుమతి, న్యూ కాంటాక్ట్ ఇన్ ప్రీమియర్ ఇనిస్టిట్యూట్స్ (ఐఐసిటి, సిసిఎంబి, యెన్ జి అర్ ఐ) మరియు హబ్సిగూడ లోని నూతన కాంటాక్ట్స్ (18), హెచ్ ఎం టి నగర్ లోని న్యూ కాంటాక్ట్స్, గర్ల్స్ హాస్టల్, ఇ బి ఎస్ కొరకు, ఆగస్ట్ 13 న జరగనున్న ఐ ఐ సి టి గాస్పెల్ ఈవెనింగ్ కోసం, బిబిఎస్, ఇబిఎస్, ఇజిఎఫ్ లు క్రమంగా అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**విద్యానగర్ జోన్ :**

నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీలు, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, డిడి హెచ్ హాస్టల్ లో ప్రారంభమైన బైబిల్ స్టడీస్, బ్రదర్ జాన్సన్ ఎఫ్.బి.ఒ జాబ్ కు షార్ట్ లిస్ట్ అయినందులకు స్తుతించండి.

గర్ల్స్ మరియు బాయ్స్ బిబియస్ మరియు ఇబియస్ సెల్స్, ఎంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్లు పరిచర్యను జాబ్ మరియు కుటుంబాన్ని బాలెన్స్ చేసుకొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్, బ్రదర్ సాల్మన్ జితేందర్ యొక్క సహోదరి సిస్టర్ షీబ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**మహేశ్వరం :**

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్లకు దేవుడు అనుగ్రహించిన చక్కని ఆరోగ్యం కొరకు, బ్రదర్ నాగరాజు అనురాధ దంపతులకు పుట్టిన కుమారుని కై, బ్రదర్ జి.ప్రసాద్ శృతి దంపతులకు పుట్టిన పాప కొరకై స్తుతించండి.

క్రమంగా జరుగుచున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ నిమిత్తం, గ్రాడ్యుయేట్లు మరియు స్టూడెంట్ల ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.

**ఖైరతాబాద్ :**

గడచిన విద్యాసంవత్సరంలో పరిచర్యలో దేవుని నడిపింపు బట్టి, నిమ్స్, కేర్, మెథడిస్ట్, నిజాం, సైఫాబాద్, ఐఐఎం కాలేజీలలో జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజియఫ్ బలపరచబడినందులకు, వరంగల్ నుండి హైదరాబాద్ కు సిస్టర్ ప్రియ ట్రాన్స్‌ఫర్ బట్టి స్తుతించండి.

సహవాసంలో ఐక్యత, నిజాం, సైఫాబాద్, ఐఐఎం కాలేజీలలో ఆగిపోయిన బైబిల్ స్టడీస్ కొరకు, ప్రేయర్ వాక్స్ మరియు ఎంపిసిలు ఎఫెక్టివ్ గా జరుగునట్లు, పయనీరింగ్ లెవల్ లో పరిచర్య చేయుటకు స్టూడెంట్లు మరియు గ్రాడ్యుయేట్లు చొరవ చూపించునట్లు, బిబియస్ కు అటెండ్ అయ్యే విద్యార్థులు డి.టి మరియు ఎల్.టి క్యాంప్ లకు అటెండ్ అగునట్లు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి :**

నూతన కమిటీ మరియు వార్షిక ప్రణాళిక కోసం స్తుతించండి.

ఈ విద్యాసంవత్సరం యొక్క వార్షిక ప్రణాళిక ఇంప్లిమెంట్ చేయునట్లు, నూతన ఇయు మరి యు ఇజియఫ్ కమిటీలు, స్టూడెంట్స్ స్టడీస్, నూతనంగా గర్ల్స్ మరియు బాయ్స్ ఇబియస్ లు స్టార్ట్ అగునట్లు, ఇవాంజెలిజమ్ పై ఫోకస్ మరియు సక్సెసర్ లను తయారుచేయునట్లు, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల, భరత్ ప్లేస్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**సైనికపురి :**

దేవుని ప్రొటెక్షన్ మరియు ప్రొవిషన్ కై స్తుతించండి.

బ్రదర్ సతీష్ శాంతవర్ధన్ మరియు అతని భార్య ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం, పిల్లలు డానియల్ మరియు కెతురా లు దేవుని భయముతో పెరుగునట్లు ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

నూతనంగా వచ్చిన విద్యార్థులు, జరిగిన ఇనాగరల్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి

ఇయు, ఇజియఫ్ కమిటీ మెంబర్స్ కొరకు, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కొరకు సిద్ధపడుతున్న విద్యార్థుల నిమిత్తం, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, ప్రేయర్ వాక్స్, ఎంపిసి ల కొరకు, సీనియర్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, ఈ సంవత్సరం యొక్క ఫోకస్ పర్సనల్ ఇవాంజలిజం మరియు హాస్టల్ బేస్డ్ మినిస్ట్రీ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ మరియు ఫ్యామిలీస్ పరిచర్యను కుటుంబాన్ని బాలెన్స్ చేసికొనుటకు, సెప్టెంబర్ లో జరుగనున్న ఇసి క్యాంప్ నిమిత్తం ప్రార్థించండి.

**రామంతాపూర్ :**

గర్ల్స్ కు నూతనంగా ప్రారంభమైన ఇబియస్, ఆగస్టు 8 న జరిగిన గాస్పల్ ఈవెనింగ్, బాయ్స్ కు జరిగిన ఫాలో అప్ బట్టి స్తుతించండి.

గర్ల్స్ కు రెగ్యులర్ ఇబియస్, బాయ్స్ బిబియస్ కొరకు, ఇసి క్యాంప్ కొరకు డెలిగేట్స్ ని సిద్ధపరుచునట్లు, గ్రాడ్యుయేట్ హెల్పర్ సిస్టర్ స్వప్న హైదరాబాద్ లోని అన్ని జోన్ లలో పరిచర్య మరియు భవిష్యత్ సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

ఇజియఫ్ కమిటీ ఏర్పాటు, గర్ల్స్ మరియు బాయ్స్ ఇబియస్ స్టార్ట్ అగుటను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ లు క్రమంగా జరుగునట్లు, క్రమంగా కాంట్రిబ్యూట్ చేయుటకు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ పాల్ కుటుంబము పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు మరియు పి.హెచ్.డి ఎగ్జాం కొరకు, బ్రదర్ దేవిడ్ కుటుంబము మరియు కుమార్తె మెల్కీ ఆరోగ్యం కొరకు, బ్రదర్ రంగారావ్ కుటుంబము మరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు, బ్రదర్ కోటేశ్వరరావు పిల్లల స్టడీస్, పి.హెచ్.డి ఎగ్జాం, బ్రదర్ మాన్య నాయక్ కుటుంబము, సిస్టర్ స్నేహ ఆరోగ్యం, సామ్యేల్ స్టడీస్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల మరియు జాబ్, విద్యార్థుల స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**మోతీనగర్ :**

ఫ్రెండ్షిప్ డే ప్రోగ్రాం మరియు ఫాలో అప్స్, ఎం.పి.సి గూర్చిన ఫెలోషిప్ ప్రోగ్రాం, రెగ్యులర్ ప్రేయర్ వాక్స్, రెగ్యులర్ ఇజియఫ్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

ఇవాంజలిస్టిక్ క్యాంప్స్ కొరకు స్టూడెంట్స్ ను సిద్దపరచుటకు, 10 గర్ల్స్ 10 బాయ్స్ ను పంపుటకు, అన్ రీచ్డ్ కాలేజీలు, సెప్టెంబర్ 13 న గాస్పల్ రిట్రీటు, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, కుటుంబము, ఉద్యోగము మరియు ఆరోగ్యము నిమిత్తము ప్రార్థించండి.

**ఘటకేసర్ :**

బైబిల్ స్టడీస్ ప్రారంభించబడుటను బట్టి స్తుతించండి. అర్థవంతమైన బైబిల్ స్టడీస్, పరిచర్యలో విద్యార్థుల చొరవ మరియు వారి స్టడీస్ కొరకు, బోడుప్పల్ నందు గర్ల్స్ బైబిల్ స్టడీ నూతనంగా ఆరంభించునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్

డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –

నల్గొండ– సహో॥ రాబర్ట్

మహబూబ్నగర్ – సహో॥ విజయ్ కుమార్

స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**వనపర్తి :**

గర్ల్స్ మినిస్ట్రీ గాస్పల్ ఈవెనింగ్ కొరకు, ఇ–క్యాంప్ కు అటెండ్ అయిన విద్యార్థుల కొరకు, క్రమంగా జరుగుచున్న ఇబియస్, బిబియస్ లను బట్టి స్తుతించండి.

ఇసి క్యాంప్ కు అటెండ్ అయిన విద్యార్థుల కొరకు, ఎంపిసి మరియు గాస్పల్ ఈవెనింగ్ ప్రోగ్రాం, ఇయు విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు మరియు ఉద్యోగం, సిస్టర్ యశోద వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**జడ్చర్ల :**

ఇ క్యాంప్ కు అటెండ్ అయిన విద్యార్థులు, ఆగష్టు 17 న బ్రదర్ జోయల్ పీటర్ వివాహాన్ని బట్టి స్తుతించండి.

బ్రదర్ జోయల్ పీటర్ వివాహ అవసరతలను దేవుడు తీర్చునట్లు, వివాహం తరువాత వారు పయనీరింగ్ ప్లేస్ లో స్థిరపడునట్లు, ఇ క్యాంప్ ఫాలో అప్, జూనియర్స్ ఫెలోషిప్ కు అటెండ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్స్ కొరకు, రెగ్యులర్ కాంట్రిబ్యూషన్ నిమిత్తం, బ్రదర్ రాజు ఆరోగ్యం మరియు కాంపిటీటివ్ పరీక్షల సిద్దపాటు కొరకు, బ్రదర్ చంద్ర యొక్క స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.




# అసాధ్యం - సుసాధ్యం

**క్రీస్తు పరిచయం :**

నేను ఒక హిందూ కుటుంబంలో జన్మించాను, నా చిన్నతనంలోనే మా అమ్మ మా అమ్మమ్మ ద్వారా క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించింది. మా నాన్న గ్రామానికి పెద్దగా ఉండేవాడు. గ్రామదేవతకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు మా ఇంటి నుండే ప్రారంభమయ్యేవి. నాన్న అంత ద్వేషించకపోయినా క్రైస్తవ్యాన్ని ఇంటిలో అంగీకరించలేదు. ఆయన తన చివరి దినాల్లో 2013లో క్రీస్తు ఒక్కడే దేవుడని ఆయనే తనను రక్షించాడని అంగీకరించారు. అమ్మను బట్టి మేము కూడా క్రీస్తును గూర్చి తెలుసుకున్నాం. చిన్నతనంలో అమ్మకు చదవడం అంతగా రాకపోయినా వాక్యాన్ని ఎంతో ఆసక్తితో చదివేది, మాకు వినిపించేది మరియు మమ్మల్ని చదవమని ప్రోత్సహించేది. నా యవ్వన దశలో నేను తొట్రిల్లకూడదని ఆమె చేసిన ప్రార్థన మరియు బైబిల్ పఠనం, పరిశుద్ధంగా జీవించాలని సవాలుచేసేవి.

**యేసుక్రీస్తుని సొంత రక్షకునిగా అంగీకరించుట:**

పైన చెప్పిన విధంగా చిన్నప్పటి నుండి నేను రెండు విశ్వాసాల మధ్య పెరిగాను. క్రీస్తు వ్యక్తిత్వం, ఆయన ప్రేమ, బోధ మరియు ఆయన అద్భుతకార్యాలు నన్ను క్రీస్తు వైపుకు ఆకర్షించాయి. బైబిల్ నా జీవితానికి చాలా దగ్గరగా, నాలో ఉన్న లోపాలకు కారణాలని స్పష్టంగా చూపినట్లు అనిపించింది. బైబిల్ చదివేటప్పుడు నాలో ఉన్న పాపపు స్వభావం అద్దంలో చూసుకుంటున్నట్టుండేది. నా రక్షణ అనుభవం గూర్చి ఫలానా సమయం చెప్పలేను గానీ, నేను నా పాపాలను ఒప్పుకోవడం, యేసే దేవుడని, నా పాపాలకు ఆయనే ప్రాయశ్చిత్తం చెల్లించాడని ఒప్పుకోవడం మరియు ఆయనను రక్షకునిగా అంగీకరించడం 2000 నుండి 2003 మధ్యలో జరిగింది. 2003వ సంవత్సరంలో నీటి బాప్తిస్మం ద్వారా క్రీస్తుని సొంతరక్షకునిగా బహిరంగంగా అంగీకరించాను.

**నిశ్చయత లేని జీవితం :**

నేను యేసుని సొంతరక్షకునిగా అంగీకరించినప్పటికి నాలో రక్షణ నిశ్చయత లేదు. దానిని బట్టి నా పాపస్వభావంలో మార్పు కోసం దేవుని యొద్ద నుండి పొందే శక్తి విషయంలో విఫలమయ్యేవాడిని. ఆలోచనలలో పాపం చేసేవాడిని. అనేక విషయాలలో ఆనందం వెదికేవాడిని. అన్నిటిలోనూ ఆ ఆనందం తాత్కాలికం గానే కొద్ది సమయం లేదా కొద్ది రోజులు మాత్రమే ఉండేది.

**EU పరిచయం:**

నేను భీమవరంలోని SRKR కాలేజీలో బీటెక్ చేస్తున్నప్పుడు నా క్లాస్మేట్ బి. పవన్ ఒక సారి క్రిస్మస్ ప్రోగ్రాంకి మరో సారి EU బైబిల్ స్టడీకి తీసుకువెళ్ళాడు. కానీ నేను చర్చికి వెళుతున్నాగా అని నెగ్లెక్ట్ చేశాను, బీటెక్ అయిపోయింది. ఉద్యోగవేటలో హైదరాబాద్ వచ్చాను. మా రూంమేట్ యం. ఆనంద్ ఎంటెక్ కి అప్లై చేస్తుంటే నేనూ మద్రాస్ యూనివర్సిటీకి అప్లై చేశాను మరియు HCUలో కూడా చేద్దామని అక్కడకి వెళ్తుండగా గేట్ లేకుండా ఎంటెక్ లేదని తెలిసింది. అనుకోకుండా మా అన్నయ్య ఫ్రెండ్ చరణ్ ప్రాస్పెక్టస్ చూసి PhD అప్లై చేయవచ్చు అని చెప్పడం బట్టి మేమిద్దరం PhD కి అప్లై చేసి మోడల్ పేపర్స్ తీసుకొని రూమ్ కు వెళ్ళిపోయాం, PhD ఎంట్రన్స్ పరీక్షలో మోడల్ పేపర్ లో ఉన్నట్టు రాలేదు కానీ నేను గత 2 నెలలుగా చదువుతున్న బిటెక్ సిలబస్ లోనివే వచ్చాయి. ఇంటర్వ్యూలో కూడా నాకన్నా ఎక్కువ క్వాలిఫికేషన్ ఉన్నవాల్లే వచ్చారు. దేవుడు వీటన్నింటిని సరాళము చేసింది EU ని పరిచయం చేయడానికే అని నాకు తరువాత తెలిసింది. నా ఫ్రెండ్ డి. రాజేష్ బైబిల్ స్టడీకి వెళ్తూ నన్నూ తీసుకువెళ్ళాడు. బైబిల్ స్టడీ నన్ను ఆకర్షించడాన్ని బట్టి నేను బైబిల్ స్టడీకి మానక వెళ్ళేవాడిని, ఆ విధంగా దేవుడు నన్ను EU లో ప్రవేశపెట్టాడు.

**EU ద్వారా నాలో దేవుని కార్యం:**

EU పరిచయమైన తరువాత నన్ను సవాలు చేసే అనేక జీవితాలు నా కళ్ళెదుట, నాతో మెలగడం చూసాను. ఇంత గొప్ప సాక్షి సమూహం లోనికి తీసుకువచ్చిన దేవునికి వందనం. నేను మొదట తాండూర్ DT క్యాంప్ కు హాజరయ్యాను. నాకు అతి దగ్గరగా ఉంటూ నన్ను మొదట నుండి తన జీవితం ద్వారా సవాలు చేసిన వారిలో ప్రముఖుడు యస్. మనోజ్ అన్న. మేమిద్దరం ఒకే హాస్టల్లో ఉండేవాళ్ళం. నేను ఎక్కువ అన్న రూంలోనే ఉండేవాణ్ణి. నన్ను అనేక విషయాలలో తర్ఫీదు చేయడానికి దేవుడు అన్నను ఎంతో అధికంగా వాడుకున్నాడు. అదే సమయంలో నేను హైదరాబాద్ LT క్యాంప్ కి వెళ్ళటం జరిగింది. క్యాంపులో స్టాఫ్ శ్రీనివాస్ అన్న 2/2 లో రక్షణ నిశ్చయత గూర్చి చెప్పటం నా జీవితంలో మరో మలుపు. ఆ సంభాషణ తరువాత రక్షణ నిశ్చయత గూర్చి అర్థంచేసుకోవడం ద్వారా రక్షణను సంపూర్ణంగా అర్థం చేసుకున్నాను. దాని తరువాత పాపము యొక్క అధికారము నా మీద లేదనే విషయం నాకు నిజమైన రక్షణ ఆనందాన్ని కలిగించింది మరియు పాపము మీద దేవుని శక్తితో పోరాడటం ఆరంభమైంది.

**చివరి మాట:**

1954లో దేవునిచేత ప్రారంభించబడి నాకును, నాలాంటి ఎందరికో దేవునిలో పునాదులు వేసిన దేవుని సాధనం UESI ముందుందు అనేకులకు ఆశీర్వాదముగా ఉండటానికి నేను నా వంతు కృషి చేయటానికి దేవుడు నాకు సహాయం చేయునుగాక. ఆమేన్.

**- సహో. వర్మ, ముంబాయి**

# FIRST EXECUTIVE COMMITTEE MEETING - 2018-19

6th August 2018

Focus areas for 2018-19:

Ibrahimpatnam (Hyderabad Dist), Jangaon (Warangal dist), A.U.Zone (Rangareddy Dist), Gadwal (Mahabubnagar), Siddipet (Medak), Adilabad (Adilabad dist), Sathupally (Khammam), Bongir (Nalgonda), Armoor (Nizamabad) & Karimnagar (Karimnagar dist)

UESI-TS Formation Day:

It was decided to inform all the District coordinators/ Regional coordinators that they include 11th JULY in their local/ District programme schedules and plan accordingly.

Implementation of the AGM'18 minutes:

All the AGM '18 may be monitored by the concerned In-charge members and required actions may be taken accordingly.

REVIEW OF MINUTES BOOK AND OTHER RECORDS:

Staff members are requested to increase personal visits to students, attend student committee meetings more, and also to verify minutes book and other EU records during their visits.

State Student Conference'19:

EC has decided to conduct State Student Conference, 2019 from 8-10, Feb 2019 at TSSC, Jangampet, Jinnaram Mandal.

Membership Drive:

EC has resolved to undertake a 'Membership Drive' for EU students in all Affiliated EU's, Functional EU's and contact Centres across all the districts in the State. The Process has to be completed by 2/10/2018.

It is resolved to request the Senior Advisors of all EU's and the staff to facilitate in conducting the Membership drive. The EU students may be given an orientation on 'Who is an EU Student' before undertaking the drive.

Support to North States:

EC has resolved to extend Pioneering and Financial support to Bihar & Jharkand States.

Installation of CC Cameras at Study Centre:

EC has decided to install CC Cameras at Study centre and requested to pray for the finances.

Regular Contribution from all EUs:

All the Senior Advisors are requested to encourage all EU's to ensure that EU contribution to State office is being sent every month without breaks even during vacation periods.

Special Program:

EC has decided to conduct a 5-day program on English language Skills, Etiquette & Personality development for Young Graduates (YGs) and Senior Students.

SPICONS' 2019:

In view of the increased vacation during 'Sankranthi' holidays, it was decided to conduct SPICONs in the month of January rather than October just as was the practice before.

EC has decided the theme of SPICON 2019 for all the regions will be **'Be a TOUCHSTONE'** Titus 2:7-8.

"....My dear brothers and sisters, stand firm. Let nothing move you. Always give yourselves fully to the work of the LORD, because you know that your labor in the LORD is not in vain."1 Cor 15:58.

"Get on your knees and pray, then get on your feet and work" – Gordon b. Hinnckley

May our Omniscient God grant Great Wisdom of God to work for the Students Kingdom.

Yours in His cause

A. Justin Anandraj

Secretary- UESI-T.S.



# మతిమరుపు గ్రాడ్యుయేట్

సర్వసాధారణంగా మనుష్యులకు మతిమరుపు ఉంటుంది, కొద్దిమందికి వయసును బట్టి వస్తుంది, కొద్దిమందికి చిన్నప్పటి నుండి ఉంటుంది. ఇలాంటి మతిమరుపు మనుష్యులను చూచినప్పుడు మనం నవ్వుకోవడం లేక వారి ద్వారా మనకు సమస్యలు రావడం సహజం. ఇలాంటి మతిమరుపుకి సంబంధించిన ఒక కథను మా పెద్దబ్బాయి(అనురాగ్) చెప్పడం ద్వారా విని నేను కూడా రెండవతరగతి ఇంగ్లీష్ బుక్ లో చదివాను చాలా ఆసక్తిగా వుంది, ఈ కథను చదివిన తరువాత మనకు కూడా ఆత్మీయమైన మతిమరుపు వుంది అని, అందువల్లే మనము కూడా దేవుని పరిచర్యలో చాలా పద్ధతులు మన పూర్వీకులు నుండి నేర్చుకున్నవి మరచిపోయి పని చేయడం వలన సరైన ఫలితాన్ని చూడలేక పోతున్నాము అనిపించింది. నేను చదివిన కథ లో ఫ్రెడ్ అనే ఒక విద్యార్థి ఉంటాడు అందరి విద్యార్థుల వలె తాను కూడా చాలా మంచివాడు. వినయంగా ఉంటాడు మరియు యథార్థవంతుడు అయితే ఫ్రెడ్ కి మతిమరుపు వుంది, ఈ మతిమరుపు వల్ల తరగతి లో అందరు ఫ్రెడ్ ని చూచి నవ్వుకునేవారు ఒక సారి ఫ్రెడ్ స్కూల్ కి ఒక పాదానికి నల్లటి షూ, రెండవ పాదానికి తెల్లటి షూ వేసుకొని వచ్చాడు. ఆ రోజు తరగతి అంతా నవ్వులే నవ్వులు, ఎగ్జామ్స్ సమయంలో ఇంగ్లీషు పరీక్ష రోజు సైన్స్ పరీక్షకు సిద్ధపడి వచ్చేవాడు దాని వల్ల ఫ్రెడ్ కి తక్కువ మార్కులు వచ్చేవి.

ఇలాంటివి చాలా వున్నాయి గాని అందులో ప్రాముఖ్యమైన ఒక సంఘటన, స్కూల్ లో ఒకసారి సైన్స్ ప్రాజెక్ట్ కాంపిటిషన్స్ లో అన్నీ తరగతుల వాళ్ళు తరగతి తరగతి గా ఒక గ్రూప్ గా ఏర్పడి "విత్తనాలు నాటి మొక్కలు పెంచడం" ఏ గ్రూపు మంచిగా చేస్తారో ఆ గ్రూపుకి బహుమతి వస్తుంది, దీని కొరకు మూడు వారాలు సమయం కేటాయించారు. ఫ్రెడ్ కి ఇష్టం వున్నా క్లాస్ వాళ్ళు ఫ్రెడ్ వల్ల బహుమతి కోల్పోవడం ఇష్టం లేదు కాబట్టి ఫ్రెడ్ ని గ్రూప్ లో చేర్చుకోవడానికి ఇష్టపడలేదు. కానీ ఫ్రెడ్ టీచర్ ని ప్రాధేయపడి గ్రూపులో జాయిన్ అవుతాడు. ఫ్రెడ్ నర్సరీకి వెళ్లి విత్తనాలు, ఫర్టిలైజర్, నీళ్లు పోసే వస్తువు లన్నీ తెచ్చుకొని అందరి లాగే విత్తనాలు నాటి ప్రతి రోజు నీళ్లు పోస్తున్నాడు, తరగతి లో అందరూ చాలా ఉత్సాహంగా ఎప్పుడు విత్తనాలు మొలకెత్తుతాయా అని ఎదురు చూస్తున్నారు, కొన్ని రోజులకు అందరి విత్తనాలు మొలకెత్తి మొక్కలు వచ్చాయి, పెద్దగా పెరిగాయి కాని, ఫ్రెడ్ నాటినవి మొలకెత్తడం లేదు, మూడు వారలు తరువాత టీచర్ అన్నీ గ్రూప్ ప్రాజెక్ట్ పెర్ఫార్మెన్స్ ని చెక్ చేసి విజేత గ్రూప్ ని ప్రకటించారు. ఫ్రెడ్ గ్రూప్ బహుమతిని పొందలేకపోయారు. గ్రూప్ అంతా కూడా చాలా బాధపడ్డారు, ఫ్రెడ్ వల్ల మన ప్రయాస అంతా వృధా అయిపోయింది అని విచారిస్తూ, ఇంతకీ ఫ్రెడ్ విత్తనాలు ఎందుకు మొలకెత్తలేదు. గ్రూప్ యొక్క విచారణలో తెలిసింది ఏంటి అంటే, ఫ్రెడ్ మట్టిని ఫెర్టిలైజర్స్‌ని కలిపాడు గాని అందులో విత్తనాలు నాటడం మరిచి పోయాడు.

ఇంతకీ ఈ ఫ్రెడ్ స్టోరీ వల్ల మనకేంటి అంటే, మనకు కూడా ఆత్మీయమైన మతిమరుపు వుండే అవకాశం చాలావుంది. మనం కూడా జోను లేక వ్యక్తిగతంగా దేవుని పని చేస్తున్నపుడు, మంచి ఫలితాన్ని చూడలేకపోతున్నాము అంటే, బహుశా దేవుని పని లో

జీవం కలిగిన దేవుని విత్తనమైన వాక్యాన్ని విత్తకుండా మరిచిపోయి ఒట్టి ప్రోగ్రామ్స్ ప్లానింగ్, ప్రెజెంటేషన్స్, ప్రోగ్రాం ఓరియెంటెడ్ పనులు చేస్తున్నాము. ఆత్మలను రక్షించుటకు శక్తి గల విత్తనం దేవుని వాక్యం(యాకోబు 1:21B) నాటకుండా, రక్షణార్ధమైన జ్ఞానమును కలిగించుటకు శక్తి కలిగిన పరిశుద్ధమైన విత్తనమును (రెండవ తిమోతీ:14a,15b) వెదజల్లకుండా, వినుట వలన విశ్వాసం కలిగించు క్రీస్తు విత్తనం(రోమా 10:17 ) హృదయాల్లోకి నాటకుండా, నీ నిర్జీవమైన మాటలతో, నీ జ్ఞానముతో, హృదయంలోని పాపాన్ని ఎత్తిచూపని ఎన్ని గంభీరమైన మెసేజెస్, బైబిల్ స్టడీస్, మంచి రంగు రంగుల పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్‌తో కూడిన doctrines అయినా ఉపయోగం లేదు. మన ఎవాంజెలికల్ బైబిల్ స్టడీకి అటెండ్ అయినా రక్షణ కార్యం జరగటం లేదు అంటే మనం ఆలోచించాలి, మనం కూడా ఫ్రెడ్ లాగా మతిమరుపుతో జీవం కలిగిన విత్తనం (దేవుని వాక్యం) నాటడం మరిచిపోతున్నాము. ప్రార్ధనా పూర్వకముగా దేవుని సన్నిధిలో ప్రార్థించి, దేవుని తలంపులతో నింపబడి, దేవుని వాక్యాన్ని విత్తడం జరగక పోతే నిత్యము పాపపు వలలో చిక్కుకొని పోతూ వున్న విద్యార్థులను రక్షించే విధానం లో ఫలితాలు రావు. అంతమాత్రమే కాదు ఇయర్ ఎండ్ ఎవాల్యుయేషన్ టైం లో నెంబర్ పరంగా చాలామంది విద్యార్థులను చూపిస్తాము, వారిలో ఎంతమందికి దర్శనం వుంది అంటే చెప్పలేకపోతాము, అంతమందిలో ఒకరిని డిస్ట్రిక్ట్ లేక స్టేట్ కి Responsibility తీసుకోవడానికి కావాలి అంటే మాత్రం, అంత క్వాలిటీ కలిగిన విద్యార్థులు లేరు అంటాము, అంటే నాసిరకమైన సైనికులను తయారుచేస్తున్నాము. దీనికి కారణం విత్తనం (దేవుని వాక్యం) నాసిరకం కాదు, దేవుని వాక్యం సజీవమైనది. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది (హెబ్రీ 4:12), కాబట్టి మన పద్దతి నాసిరకమైనది, ఫ్రెడ్ గ్రూప్ కి మూడు వారాలు ఇచ్చినట్టే మనకు కూడా సంవత్సరం సమయం లో మన నాయకుల ద్వారా టార్గెట్స్ గోల్స్ ప్రణాళిక ఇవ్వడం జరుగుతుంది.

ఇలాంటి సంవత్సరాలు చాలా గడిచి పోయాయి, కనీసం ఈ సంవత్సరం అయినా దేవుని పని నీ దేవుని పద్దతిలో మన పూర్వీకుల మార్గాలు అనుసరించి, మన తెలంగాణా రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే నాయకులను తయారు చేద్దాం, అప్పుడు మాత్రమే మన UESI మిషన్ లో (UESI Seeks to Evangelize Post-Matric Students In India, nurture them as disciples of the Lord Jesus that they may serve the Church and the Society') మూడవ భాగమైన సంఘానికి, సమాజానికి ఉపయోగపడే నాయకులను చూడగలం. (ప్రస్తుతం మన మినిస్ట్రీని నడిపించడానికి కూడా విద్యార్థుల కొరత వుంది, ఇది కాదని చెప్పగలమా, మన ఇంటిని నడిపించే విద్యార్థి నాయకులను మనం తాయారు చేయడం లోనే వెనుకబడి ఉంటే ఎప్పుడు సంఘానికి, సమాజానికి ఉపయోగపడే విద్యార్థులను తయారు చేయగలం). మన దగ్గరి నుండి వెళ్లిన విద్యార్థులు ఎంతమంది వేరే EU/EGFs లో ఉపయోగపడుతున్నారు, ప్రభు పని లో వాడబడుతున్నారు, మన పాల్ గారు అన్నట్లు (మన దగ్గర తర్ఫీదు పొంది వేరే ప్రాంతంలో వాడబడుతున్నారా, ఎవరైనా మేలు పొందుతున్నారా?) పాల్ గారు Corinthians సంఘాన్ని ఉద్దేశించి చెప్పినట్లు, సిరాతో వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకల మీద జీవముగల దేవుని ఆత్మతో, మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు (2 కొరింథీ 3 :3) మనం చెప్పగలమా ? మనం చేస్తున్న పనికి ఎలాంటి నాణ్యత వుంది ? మనకు న్యాయనిర్ణేత దేవుడే (వాని వాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలు పరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్ని యే పరీక్షించును (1 కొరింథీ 3:13)). కాబట్టి మనలను మనం సరిచేసుకొని, మన పూర్వికులు నేర్పిన మార్గాలు, సూత్రాలు మరచిపోకుండా ప్రార్థన, దేవుని వాక్యం, వ్యక్తిగత సువార్త, మెంటరింగ్, పర్సనల్ కేరింగ్, ప్రేయర్ వాక్స్ అనే మూల పాఠాలతో మరి ముఖ్యముగా మన పాల్ గారు అన్నట్లు తిమోతీ కి రాస్తూ నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము. నీవీలాగుచేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు (1 తిమోతి 4:16). మంచి పరిచర్య చేద్దాం భళా నమ్మకమైన గ్రాడ్యుయేట్ అనిపించుకుందాం.

దేవుడు మళ్ళీ అవకాశం ఇస్తే ఇదే మతిమరుపు ఫ్రెడ్ తో మరో తలంపుతో మళ్ళీ కలుస్తాను అంతవరకు సెలవు .

సహో. వై.సత్యవేలు, హైదరాబాద్.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డా॥ దేవపాల్



**"నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" - పౌలు**

"ఈ రోజు అంటే ఆగష్టు 31, 1990 సం॥న వరంగల్ ఆర్.ఇ.సి. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము ఈ బహుముఖ ప్రజ్ఞాశాలిని అభినందిస్తుంది." ప్రొఫెసర్ జ్ఞానముత్తమ్ డా॥ దేవపాల్ గారి స్వచ్ఛంద పదవీ విరమణ సమయంలో అభినందనలు తెలియజేస్తూ మాట్లాడిన మాటలు ఇవి.

మాదిరి జీవితాలను జీవించడం అరుదైపోయిన ఈ దినాలలో దేవుని కృపను బట్టి, దేవుని కోసం జీవిస్తూ, దేవుని పిల్లల కోసం గొప్ప మాదిరిని వదలి వెళ్ళిన ప్రొ॥ జి. దేవపాల్ గారి జీవితం మనకెంతో ప్రోత్సాహకరం. యు.ఇ.యస్.ఐ. కుటుంబానికి ఆయన జీవితం ఒక మాదిరి. తన గురువైన యేసుక్రీస్తు ప్రభువు అడుగుజాడలలో నడుస్తూ, జీవితాంతం ఆయన శిష్యునిగా దేవపాల్ గారు జీవించారు. క్రైస్తవ్యం అంటే ఏమిటో ఆయన ఇతరులకు చూపించారు, నేర్పించారు. నశించిపోతున్న విద్యార్థులు రక్షింపబడాలనే గొప్ప భారం ఆయనకు ఉన్నది. దేవుని వాక్యాన్ని చక్కగా బోధించే గొప్ప ఉపాధ్యాయుడు. సాధారణంగా కనిపించే ఆయన జీవనశైలి వెనుక గొప్ప పాండిత్యం దాగి ఉంది. కళాశాలలో ఆయన గౌరవప్రదమైన జీవితం జీవించారు. పరిచర్యలో నమ్మకత్వాన్ని చూపించారు. విద్యార్థుల్లో అలాగే గ్రాడ్యుయేట్లలో ఒకరిగా ఆయన మెలిగేవారు. వారి గృహము ప్రభువు పరిచర్య కోసం తెరిచిన గృహం. ఆయన అన్నిటి కన్నా దేవుని ఎక్కువగా ప్రేమించాడు. దేవుని కోసం జీవించిన జీవితం అనేక తరాల వారికి మాదిరిగా ఉంటుంది అన్న మాట అక్షరసత్యం.

## జననం - విద్యాభ్యాసము

తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్‌వెలి నందలి ఉడంగుడి ప్రాంతంలోని క్రిష్టియన్ నగర్‌లో జ్ఞానయుత్తం, తంగముత్తు దంపతులకు 21 డిశంబర్ 1933సం॥లో ప్రొ॥ జి. దేవపాల్ గారు జన్మించారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు సి.యస్.ఐ. హైస్కూలు, మేఘనపురం నందు చదివారు. ఇంటర్మీడియేట్ పాలాయంకొట్టి నందలి సెయింట్ జాన్స్ కళాశాలలో పూర్తి చేశారు. కోయంబత్తూర్‌లోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో బి.ఇ. పూర్తి చేసి. యమ్.ఇ. ఇంజనీరింగ్ కళాశాల, గిండీ, మద్రాసు నందు విద్యను కొనసాగించారు. యం.యస్.సి. (ఇంజనీరింగ్) ఇంపీరియల్ కళాశాల లండన్‌లో అభ్యసించారు. ఇరవై సుదీర్ఘ సంవత్సరాల అనంతరం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు నందు పి.హెచ్.డి. చేశారు. గొప్ప విద్యార్హతలు కలిగిన విద్యావేత్త అయినా దేవునికి విధేయుడు.

**"దేవునికి, ఆయన వాక్యానికి విధేయత చూపిన గొప్ప దైవజనుడు దేవపాల్" - పి.టి. చాందాపిళ్ల**

## దేవుని ఉన్నత పిలుపు :

లండన్‌లో ఇంపీరియల్ కళాశాలలో ఎమ్.ఎస్సీ ఇంజనీరింగ్ పూర్తి చేసి తిరిగి వచ్చాక తమిళనాడులోనే దేవపాల్ గారికి ఎన్నో ఉన్నత ఉద్యోగావకాశాలు వచ్చాయి. వరంగల్‌లోని రీజనల్ ఇంజనీరింగ్ కళాలలలో (ప్రస్తుతం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అని పిలుస్తున్నారు.) పని చేయడం దేవుని చిత్తమని స్పష్టంగా ఆయన తెలుసుకున్నాడు. తన తల్లితండ్రుల అనుమతితో, దేవుని ఉన్నత పిలుపుకు లోబడి 1960 డిశంబరులో వరంగల్ అనే తన మిషన్ పొలంలో అడుగుపెట్టాడు. ఆ ప్రాంతాన్ని ఆయన ఎంతగా ప్రేమించాడంటే, ఆ ప్రాంతాన్ని విడిచి తన స్వరాష్ట్రానికి వెళ్ళి స్థిరపడాలని ఆయన ఎన్నడూ ఆలోచించలేదు. ఆ సమయంలో రాడికల్ ఉద్యమానికి రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్ కేంద్రంగా ఉండేది. కాని ప్రభువు పట్ల, ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల ఆయన కున్న ప్రేమ, దేవుని రాజ్యాన్ని స్థాపించాలనే ఆకాంక్ష ఆయనను ఇక్కడకు నడిపించాయి.

రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్‌లో చేరిన 3నెలల తరువాత దేవపాల్ గారు ప్రభువు నుండి ఒక దర్శనం పొందారు. ఆ దర్శనంలో విద్యార్థుల కోసం ప్రార్థించాలన్న ప్రేరణ ఆయనకు కలిగింది. ఆయన ప్రార్థిస్తుండగా రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులయిన జాన్ సుందర్‌రావు, పాండ్యన్, జయరాజ్ ఆయనతో కలిసారు. కళాశాల విద్యార్థుల కోసం ఒక చిన్న ప్రేయర్‌సెల్‌ను ప్రారంభించడం దేవుని చిత్తమని ఈ దర్శనం ద్వారా ఆయనకు అర్థమైంది. ఆ రోజు నుండి ప్రేయర్‌సెల్ కోసం సహవాసం కోసం ఎలా ఆహ్వానించాలో ప్రణాళిక వేయడం ప్రారంభించారు. సెప్టెంబర్ 1961లో ప్రారంభమైన ఈ చిన్న ప్రేయర్‌సెల్ రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య జరిగిన అద్భుతమైన పరిచర్యకే కాక నేటి తెలంగాణా రాష్ట్ర పరిచర్యకు నాంది అయింది. 2RT/128, లేజర్ కాలనీ, వరంగల్ అనే అడ్రసు గల గృహము విద్యార్థి పరిచర్యకు తెరిచిన గృహమయింది.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు ఆయనను అంకుల్ దేవపాల్ అని సంబోధించేంత స్వాతంత్ర్యం ఆయన వారికిచ్చాడు. విద్యార్థులకు వారి గృహము స్వంత గృహముగా ఉండేది. గొప్ప ఆత్మీయతను, సహవాసాన్ని వారు అనుభవించారు. ఇయు విద్యార్థుల ను తమ స్వంత పిల్లలుగా భావించారు. తమ భోజన బల్లపై తమ పిల్లలతో సమానంగా వారిని చూసేవారు. కృప గల దేవుడు వారి అవసరాలన్నీ తీర్చి చాలిన దేవుడుగా వారి జీవితంలో ఆయన నిరూపించుకున్నాడు. ఆ గృహంలో పొందిన ప్రేమ, వాత్సల్యాలను బట్టి అనేక మంది విద్యార్థులు ప్రభువును విశ్వసించారు. సాంబారు, అన్నం రుచిని విద్యార్థులు ఆస్వాదించేవారు. సాంబారు తగ్గినప్పుడు వేడి నీళ్ళు ఉప్పు కలిపినా ఆ రుచిని విద్యార్థులు మరిచేవారు కాదు.

**"ప్రతి బుధవారం దేవపాల్ గారింట్లో బైబిల్ స్టడీ, ప్రార్థన, సహవాసం కోసం కలుసుకొనే వాళ్ళం"**

– జాన్ సుందరరావు

**వివాహము :**

14-06-1961న సహోదరి లీలావతి గారితో దేవపాల్ గారి వివాహం జరిగింది. దేవుని పనిలో ఇద్దరూ సమాన భాగస్తులు కావడం ఆయన చిత్తాన్ని రుజువు చేస్తుంది. విద్యార్థులకు కుటుంబంగా ఆత్మీయ ఆతిథ్యాన్ని ఇచ్చేవారు. విద్యార్థులు తమ ఇంటికి ఏ క్షణంలోనైనా వస్తారనే ఉద్దేశంతో ఆమె అదనంగా భోజనం సిద్ధం చేసేవారు. విద్యార్థులు సెల వులకు ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె వారిని ప్రభువుకు నమ్మకంగా జీవించమని ప్రోత్సాహిస్తూ ఉత్తరాలు వ్రాసేవారు. ఆమె తన భర్తకు పరిచర్యలో ఎంతో సహకారాన్ని అందించారు. 1998లో లీలావతి గారు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు. ఆ సమయంలో దేవపాల్ గారు ఇయు క్యాంప్‌లో బోధించడానికి ఒరిస్సా వెళ్ళారు. లీలావతి గారిని ఖాజీపేటలోని సెయింట్ ఆన్స్ వైద్యశాలలో చేర్చారు. అత్యవసరంగా రక్తం కావాలని వైద్యులు తెలిపారు. ఈ విషయం విద్యార్థులకు తెలిసింది. అనేక మంది విద్యార్థులు రక్తం ఇవ్వడానికి వైద్యశాలకు వచ్చారు. వారిపట్ల విద్యార్థుల ప్రేమకు ఇది తార్కాణం. వారు వరంగల్‌లోని విద్యార్థులకు దేవుడు ఇచ్చిన బహుమతి అని చెప్పడం అతిశయోక్తి కాదు.

**" ఓపెన్ హోం కోసం లీల అక్క చేసిన త్యాగాలు నాపై ఎంతో ప్రభావం చూపాయి"**

– జె.యస్.ఎ. జూలియస్.

**యథార్థత :**

"బోధించే ముందు పాటించు" అనే సూత్రాన్ని ఆయన తుచ తప్పకుండా పాటించేవారు. దేవునితో సమయానికి ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు.. ఆయన ఎప్పుడూ మౌనధ్యానాన్ని మానివేయలేదు. దేవుని చిత్తం చేయడానికి ఆయన ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేవారు.

ఆయన బోధించే ముందు ప్రసంగించే ముందు ఎప్పుడూ కొత్తగా నోట్సు సిద్ధం చేసుకొనేవారు. పాత నోట్సులను ఎన్నడూ ఉపయోగించేవారు కాదు. ప్రతి చిన్న విషయంలో ఆయన జాగ్రత్తగా ఉండేవారు. ఆయనకున్న గొప్పలక్షణం ఇతరుల తప్పులను వెంటనే మరచి పోవడం. వాటిని మరెన్నడూ జ్ఞాపకం చేసుకునే వారు కాదు. అంతేకాక ఇతరుల గురించి వ్యతిరేకంగా ఎప్పుడూ మాట్లాడేవాడు కాదు. ఆయన క్రమశిక్షణ గల వ్యక్తి. ఇతరులు కూడా క్రమశిక్షణతో ఉండాలని ఆశించే వ్యక్తి. మనం 'అవును' అంటే 'అవును', 'కాదు' అంటే 'కాదు' అని మాత్రమే అనాలని ఆయన ఎప్పుడూ నొక్కి చెబుతుండేవారు. ఆయన మాట ఇస్తే దాన్ని తప్పేవాడు కాదు. ఆయన మాటను నిలబెట్టుకోవడానికి ఎంత త్యాగమైనా చేసేవారు. ప్రతి విషయంలో ఆయన సత్యం చెప్పేవారు. ఆయన చాలా కఠినమైన నియమాలతో, విలువలతో జీవించారు. ఆయన బాధ్యతలను సేవ చేయుటకు అవకాశాలుగా భావించారు. వాటిని హోదాగా, ఆధిక్యంగా ఎన్నడూ భావించలేదు.

**"ఒక క్రమపద్ధతిలో పని చేయడాన్ని అంకుల్ ఇష్టపడేవారు.**
**అస్తవ్యస్తంగా పనిచేయడం ఆయనకు నచ్చేదికాదు."**

**– ప్రొ. టి. మైకేల్ కుమార్**

## విద్యార్థుల మధ్య సేవ :

1960 డిశంబరులో దేవుని నడిపింపుతో వరంగల్ పట్టణంలో అడుగుపెట్టాడు. జాన్ సుందర్‌రావు, పాండ్యన్, జయరాజ్ అనే ముగ్గురు రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో 1961 సెప్టెంబరులో ప్రెయర్ సెల్ ప్రారంభించారు. రాడికల్ విద్యార్థి యూనియన్ బలంగా కళాశాలలో వెళ్ళూను కొని ఉన్న దినాలు, దేవుని రాజ్యం స్థాపించాలనే ఆయన ఆకాంక్ష ఇంకా బలంగా ఉంది. ఇయు విద్యార్థుల ను తమ పిల్లలుగా భావించారు. విద్యాపరంగా, ఆధ్యాత్మికపరంగా, అనేక మంది విద్యార్థుల జీవితాలను నిర్మించడంలో ఆయన, ఆయన భార్య ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషించారు.

గ్రాడ్యుయేట్లను, విద్యార్థులను తనదైన శైలిలో ఆయన కౌన్సిల్ చేసేవారు. క్యాంపస్ వదలివెళ్ళిన విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు ఫోన్ ద్వారా మాట్లాడుతూ సలహాలు, సూచనలు ఇచ్చేవారు. విద్యార్థులలో నాయకత్వాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఆయన చాలా స్పష్టమైన ఉద్దేశంతో ఉండేవారు. ఆయన సీనియర్ అడ్వయిజర్‌గా ఉన్న సమయంలో కమిటీలోని విద్యార్థులందరినీ నాయకులుగా తీర్చిదిద్దేవారు. దేవుని వాక్యాన్ని, ఇంగ్లీషు పాటలను ఇయు విద్యార్థులకు ఆయన నేర్పించేవారు. సెలవు రోజుల్లో విద్యార్థుల కోసం రిట్రీటులను ఏర్పాటు చేసేవారు. జాన్ సుందర్‌రావు లాంటి విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి కోటగిరి నాయకత్వపు శిక్షణ శిబిరానికి పంపారు. క్రీస్తును అంగీకరించి విద్యార్థులు రక్షణ పొందాలని, రక్షణ పొందినవారు ఆత్మీయ జీవితంలో ఎదగాల న్నది ఆయన తపన. వరంగల్‌లోని విద్యార్థులకు దేవపాల్ గారి కుటుంబం దేవుడిచ్చిన బహుమానం. దేవుని రాజ్య విలువలే ఆయనను నడిపించాయి. ఒక దర్శనంతో, దాన్ని నెరవేర్చే అకుంఠిత దీక్షతో ఆయన పని చేసిన విధానం రాబోయే తరాల వారికి గొప్ప సవాలుగా ఉంటుంది.

**"ప్రభువు ఆయనకు వరంగల్ పట్ల దర్శనాన్ని ఇచ్చారు. ఆ పరలోకపు దర్శనానికి ఆయన విధేయత చూపాడు. ఆ విధేయతకు ఫలము వరంగల్ ఇయు"**
**- రెవ. పి.సి. వర్గీస్**

## గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయుల మధ్య సేవ :

దేవపాల్‌గారు శని, ఆదివారాల్లో దేవుని పని కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళేవారు. అక్కడ విద్యార్థులతో పాటు గ్రాడ్యుయేట్లను కూడా ప్రోత్సాహించేవారు. సమయాన్ని, డబ్బును యువనాయకులను తయారు చేయుటలో ఖర్చు చేసేవారు. డా.కె. యాదగిరి లాంటి గ్రాడ్యుయేట్లను ఇ.జి.ఎఫ్ మీటింగ్స్‌కు హాజరు కమ్మని ప్రోత్సహించారు. ఔట్‌రీచ్ మీటింగ్స్‌కు, క్యాంపులకు ప్రోత్సాహించేవారు. లూకా 14:28-33 ఆధారంగా ఆయన చేసిన ప్రసంగం ఎంతోమంది గ్రాడ్యుయేట్లను ప్రభావితం చేసింది. క్రమశిక్షణ, క్రైస్తవ జీవితంలో ఎదగడం వంటి అనేక విషయాలు ఆయన గ్రాడ్యుయేట్లకు నేర్పించారు. ఆయన గొప్ప మాదిరి. వ్యక్తుల పట్ల, వారి సమస్యల పట్ల ఆయన శ్రద్ధ చూపించేవారు. వాక్యపఠనం, బోధనా విషయాలలో ఆయన ఎంతో ప్రభావాన్ని చూపించారు.

ఆయన దర్శనం సుదూర ప్రాంతాల ను తాకింది. ఉపాధ్యాయుల మధ్య సేవ చేయుటకు ఇవాంజిలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా (ETFI) ప్రారంభించుటలో ఆయన సాధనంగా ఉన్నారు. 1974 డిశంబరు 28న ETFI నాగపూర్‌లో జరిగిన UESI 20 సంవత్సరాల ఉత్సవంలో ఆవిష్కరింపబడింది. 1990లో పూర్తికాల పరిచర్య కొరకు ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆ సమయంలో ఒక ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేయుటకు అవకాశం వచ్చింది. నేను పదవీ విరమణ చేసింది ETFI లో పని చేయడానికి, అంతేకాని డబ్బు సంపాదన కొరకు కాదని నిర్మొహమాటంగా తిరస్కరించాడు. ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులలో ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నారు. అవి ఏవీ ప్రభువు పనిని నెరవేర్చుటలో ఆయనను ఆపలేకపోయాయి. తమ గృహంలో ఒక చిన్న కార్యాలయం ప్రారంభించారు. అనేక ప్రాంతాలకు ఉత్తరాలు విస్తారంగా వ్రాసేవారు. అనేక ప్రాంతాలకు తరచుగా వెళ్ళేవారు. పరిచర్య, ప్రయాణ ఖర్చులు స్వంతగానే భరించేవారు. పిల్లల చదువు, కుటుంబ పోషణ ఒక సవాలుగా ఉండేది.

1983 మొదటి ETFI సమావేశంలో మాట్లాడుతూ ETFI కోసం ఏ పని చేయకుండా ఉండడం కన్నా, దాని కోసం చనిపోవడం మేలని, ETFI కోసం ఎంతటి శ్రమకైనా సిద్ధంగా ఉన్నానని ప్రకటించాడు. ఆ మాటలకు కట్టుబడి తుది శ్వాస విడిచే వరకు ఆయన ETFI కోసం పరితపించాడు.

ఉపాధ్యాయులు తరగతి గదిలో ఉప్పు, వెలుగు లాంటి వారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మాదిరిగా ఉంటారని, అందుకే వారిని సౌవార్తీకరించాలని ఆయన ఆశ, పట్టుదల, నమ్మకం.

**"దేవుని రాజ్యం కోసం వ్యక్తులను, కుటుంబాలను నిర్మించే బృహత్తర కార్యక్రమంలో వారు**

**ఎన్నో విషయాలను త్యాగం చేశారు.” – సహోదరి తహేరా బేగం**

**ఆదర్శ ఉపాధ్యాయుడు :**

రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న అద్భుతమైన మెకానికల్ ఇంజనీరింగ్ లేబరేటరీ దేవపాల్ గారి కృషి ఫలితమే. క్రొత్త యంత్రాలు వచ్చిన ప్రతిసారి లేబరేటరీలో పనివాళ్ళతో ఉండి ఆయన వాటిని అమర్చేవారు. అర్ధరాత్రి అయినా పని పూర్తి అయిన తర్వాతే ఇల్లు చేరేవారు. కంబూస్టేషన్, టర్బో మిషనరీలపై ఆయన ఇచ్చిన ఉపన్యాసాలు ముచ్చుతునకలుగా మిగిలిపోయాయి. తనకు ఉన్న తృష్ణ, పని పట్ల ఉన్న నిబద్ధత మూలంగా మన దేశ మాజీ రాష్ట్రపతి శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి సమక్షంలో రాకెట్ మోటర్‌ను ప్రయోగించి అభినందనలు పొందారు. కేవలం విద్యార్థి పరిచర్యలో నిమగ్నమై వున్నందున పి.హెచ్.డి పూర్తి చేయకుండా 20సంIIలు పదోన్నతి లేకుండా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గానే ఉండిపోయారు. దేవుని మహిమ నిమిత్తం తన భార్య సలహా మేరకు 20సంIIల తరువాత “Solid Propellant Rocket” అనే అంశంపై వ్యాసాన్ని సమర్పించి కేవలం 2సంIIలలోనే IIT మద్రాసు నుండి 1984లో డాక్టరేట్ పొందారు.

దేవపాల్ గారి పట్ల విద్యార్థులకు చాలా గౌరవం ఉండేది. ఆయన నిజాయితీగా ఉండేవారు. పాఠ్యాంశాలను చక్కగా బోధించేవారు. అంతేకాక తన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించేవారు. ఆయన చూపిన మాదిరి అనేక మంది ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేటట్లు ప్రోత్సహించింది.

**“కళాశాల యాజమాన్యం ఆయనను క్లుప్తంగా GDP అని పిలిచేవారు.**
**దీనికి నాభాష్యం Godly Dedicated Proffessor.” – డా. శుభకుమార్**

**శ్రమ... కన్నీరు.... పరలోక పిలుపు :**

1998లో ఆయన భార్య అనారోగ్యం పాలయ్యారు. అదే సమయంలో దేవపాల్ గారు ఒక ఇయు క్యాంప్‌లో బోధించడానికి ఒరిస్సా వెళ్ళవలసి వచ్చింది. ఇది ఆయనకు పరీక్షా సమయం. తన దేవుడే శ్రద్ధ తీసుకుంటాడని విశ్వసించి ఆయన ఒరిస్సా వెళ్ళారు. ఆయన విశ్వాసాన్ని దేవుడు ఘనపరచాడు. ఆయన భార్య అనారోగ్యం నుండి స్వస్థత పొందింది.

తన జీవితంలో దేవపాల్ గారు ఎన్నో కష్ట పరిస్థితులు ముఖ్యంగా ఆర్థిక, ఆరోగ్య విషయాలలో ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నారు. కానీ అవేవి ప్రభువు పనిలో వేర్వేరు బాధ్యతలు నెరవేర్చుటలో ఆయనను ఆపలేక పోయాయి. 1962లో కిడ్నీకి గాయమైనప్పుడు సుమారు 3నెలలు హాస్పిటల్‌లోనే వున్నారు. అలాంటి పరిస్థితులలో కూడా ప్రభువు నందు ఆయన విశ్వాసం నిలకడగా ఉండేది.

23 జూలై 2002న వీరు ప్రభువు పిలుపునందుకొని పరలోకానికి వెళ్ళిపోయారు.

**ముగింపు :**

1991 నుండి 2001 వరకు వీరు UESI అధ్యక్షులుగా పనిచేశారు. తరువాత 2001 నుండి కొన్ని నెలల పాటు అధ్యక్షులుగా తన సేవలు అందించారు. యుఇయస్ఐకి అనుబంధంగా ఇవాంజెలికల్ టీచర్స్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా (ETFI) అను ఉపాధ్యాయుల మధ్య పనిచేసే ఒక సంస్థను ప్రారంభించడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. దేవుని పరిచర్య చేసిన డా. దేవపాల్ గారు మనకందరికి గొప్ప మాదిరి, ఆ మాదిరిని గుర్తు చేసుకుంటూ, అనుకరించాలి.

**(సేకరణ :** “ప్రొ. జి. దేవపాల్ గారి తీపిజ్ఞాపకాలు” నుండి సేకరించడమైనది.)

**– వి.వి. డెస్క్**




Good news!! To all the single graduates in UES-TS, EGF Working committee come up with the secured website to help the single graduates marriage proposals. So please send your filled profile to Bro. Kishore, e-mail ID: kishoredasari29@gmail.com or the elders in your region. Filled profiles will be uploaded in the website and only available for the elders to pray and help in the marriage proposals. Here is the website for elders http://www.ctunestore.com/uesi-ts-sgps.html (Note : You need the username and Password to login to the single graduates profile, Please contact Br. Kishore, +919866540322 for the details.)

**With Prayers,**
**D.Kishore,**
**R.R.Dist.**

సమకాలీన సమస్య



# పాలిథిన్ తో పరేషాన్

**"ఆకాశములు యెహోవా వశము..... భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు" కీర్తనలు 115:16.**

పాలిథిన్ సంచి అంటే అదేదో క్రేజ్.... పుస్తకాలు, బట్టలు, పండ్లు, కూరగాయలు, రోజువారీ సరుకులు.... ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి వస్తువును అందులోనే కుక్కేయడం అలవాటు చేసుకున్నాడు సగటు మానవుడు. అంతేకాదు చవగ్గా వస్తుందనీ, తేలికగా, నాజూకుగా ఉంటుందనీ తెగ వాడేయడం ప్రారంభించాడు. ఆ అలవాటే ముదిరి ఈనాడు మానవ మనుగడకు శాపంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా రోజుకు వాడుతున్న వందకోట్లకు పైగా పాలిథిన్ సంచులు ఏమైపోతున్నాయి ? మట్టిలో, నీటిలో, అడవుల్లో, గుట్టల్లో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలుగా పేరుకుపోతున్నాయి. ప్రస్తుతం మానవజాతిని వణికిస్తున్న ప్రధాన సమస్య పాలిథిన్ వ్యర్థాలు అని చెప్పవచ్చు.

జులై 1, 2018 నుండి హైదరాబాద్ మహా నగరంలో 40 మైక్రాన్ల మందం వరకు వుండే పాలిథిన్ కవర్లను నిషేధించారు. పల్లెలతో పోలిస్తే పట్టణాలలో వీటి వాడకం ఎక్కువనే చెప్పవచ్చు. ఈ నిషేధ ఆజ్ఞలు ఎంత వరకు పనిచేస్తాయో వేచి చూడాలి. పాలిథిన్ సంచుల నిషేధం కన్నా అవి వాడే వ్యక్తులలో నిజాయితీ ఎంతో అవసరం. పాలిథిన్ సంచులను వ్యతిరేకించడానికి ప్రతి వ్యక్తి స్వయంగా పూనుకుంటే గాని ఇది సాధ్యం కాదు.

19 వ శతాబ్దపు చివరలో హాన్స్ వాన్ అనే జర్మన్ శాస్త్రవేత్త పాలిథిన్ ను కనుగొన్నాడు. పాలిథిన్ సంచులలో గల సౌకర్యానికి మురిసిపోయిన వ్యాపారులు దానిని అనేక విధాలుగా ప్రజలకు పరిచయం చేశారు. పాలిథిన్ ద్వారా కలిగే నష్టాలలో ముఖ్యమైనవి – అది వేల సంవత్సరాల వరకు నశించిపోదు. అంతేకాదు భూమిలో వుండి వాన నీరు ఇంకిపోకుండా ఇవి అడ్డుపడతాయి. వాటి మూలంగా పచ్చటి పంట పొలాలు బీడు భూములుగా మారిపోతాయి. పాలిథిన్ సంచులను కాల్చివేసినా ఆ మంటలలో నుండి వచ్చే కొన్ని రకాల విషవాయువులు వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. పాలిథిన్ సంచులు తింటున్న పశువులు చనిపోతాయి. సముద్రంలోని అనేక జలచరాలు నశించిపోతాయి. పాలిథిన్ వలన నాడీ వ్యవస్థ దెబ్బ తిని ప్రాణి మనుగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది.

మనం ఇప్పటిదాకా ఉత్పత్తి చేసిన పాలిథిన్ కవర్ల సంఖ్య పది లక్షల కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా సముద్రంలో విసిరేసే ప్లాస్టిక్ వ్యర్థాలు ఏటా సుమారు 45 వేల టన్నుల వరకు ఉంటాయి. పాలిథిన్ వాడకంలో ప్రపంచంలో మనం 3 వ స్థానంలో వున్నాం. ఇప్పటికీ చాలా దేశాలు పాలిథిన్ అనర్థాలను గుర్తెరిగి దాని వాడకంపై ఆంక్షలు పెట్టాయి. మనదేశంలో కూడా కొన్ని ప్రదేశాలలో నిషేధం విధించినా అవి పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు.

పాలిథిన్ ను నివారించాలంటే మొదటిగా ఆ ఉత్పత్తులను తిరస్కరించాలి. పాలిథిన్ సంచులకు బదులు జనపనార (జూట్), గుడ్డ సంచులను ఉపయోగించాలి. పాలిథిన్ వాడకాన్ని తగ్గించుకోవాలి. పాలిథిన్ సంచుల నియంత్రణకు ఉద్యమం రావాలి.

అవి విక్రయించే వారిని అడ్డుకోవాలి. అవసరమైతే సమాచార హక్కును వినియోగించి ప్రజోపయోగ వ్యాజ్యాలు వేయాలి. గ్రామాల్లో జిల్లాల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళాలి. సోషల్ నెట్ వర్కింగ్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి ప్రజలలో అవగాహన కల్పించాలి.

పాలిథిన్ లోని మంచి గుణాలను మాత్రమే తీసుకొని తయారు చేస్తున్న బయోప్లాస్టిక్ సంచులను ఉపయోగించాలి. వీటిని కొన్ని రకాల మొక్కల నుంచి తీసిన నూనెలతో తయారు చేస్తారు. ఇవి 120 రోజుల్లో మట్టిలో కలిసిపోతాయి. ఉప్పు నీటిలో కరిగిపోతాయి. సముద్ర జీవులకు ఎలాంటి హాని జరుగదు. ప్రస్తుతం యూరప్ లాంటి దేశాలలో వీటికి చక్కని ఆదరణ లబిస్తున్నది. మనదేశంలో కూడా ఇటువంటి ప్రత్యామ్నాయ వస్తువులను తయారుచేయాలి.

**ప్లాస్టిక్ వస్తువులకు పెట్టాలి ఇక చెక్ .......** ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే పదార్థ అణువులతో కాకుండా కృత్రిమంగా తయారు చేసే అణువులతో (పాలిమర్స్) నిర్మితమయ్యే పదార్థమే ప్లాస్టిక్. ప్లాస్టిక్ తయారీకి వాడే మూల పదార్థం ముడి చమురు (క్రూడ్ ఆయిల్), ముడి చమురును 400 డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేస్తారు. అందులో లభించే 'నాప్తా' అనే పదార్థాన్ని 800 డిగ్రీల సెల్సియస్ వరకు తిరిగి వేడి చేసి మరల వెంటనే 200 డిగ్రీల వద్ద చల్లారుస్తారు. ఇలా చేసినపుడు మోనోమర్స్ అనే చిన్న అణువులు ఒకదానితో ఒకటి కలిసి పొడవైన, శక్తివంతమైన 'పాలిమర్స్' అనే అణుగొలుసులుగా ఏర్పడతాయి. ఈ పాలిమర్లకు వివిధ రసాయనాలను కలపడం ద్వారా వివిధ ధర్మాలు కలిగిన కృత్రిమ పదార్థాలు లేదా 'ప్లాస్టిక్ పదార్థాలు' తయారవుతాయి.

విమాన భాగాల తయారీలో స్టీలుకు బదులు ప్రస్తుతం ప్లాస్టిక్ ను ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా గృహ నిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి వాడుతున్నారు. ప్రస్తుతం మనం ఉపయోగించే గృహోపకరణాలలో ఎక్కువ భాగం ప్లాస్టిక్ తో చేసినవి కావడం విశేషం. ఇదివరకు ఉపయోగించిన గ్లాస్, వెదురు, స్టీల్ సామానుల స్థానంలో ఇప్పుడు ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నాం.

ఈ రోజుల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగం కూడా ఎక్కువయ్యింది. ప్లాస్టిక్ సంచులు 3 రకాల పాలిమర్లలో ఏదైనా ఒక దానితో తయారవుతాయి. పాలిఎథిలిన్ -1) ఎక్కువ సాంద్రత గల పాలి ఎథిలిన్ హెచ్.డి.పి.ఇ. 2) తక్కువ సాంద్రత గల పాలిఎథిలీన్ ఎల్.డి.పి.ఇ. 3) సరళంగా తక్కువ సాంద్రత గల పాలిఎథిలీన్ ఎల్.ఎల్.డి.పి.ఇ. సాధారణంగా మనం వాడే కిరాణా సంచులు హెచ్.డి.పి.ఇ తో మరియు డ్రై క్లీనర్స్ వాడే సంచులు ఎల్.డి.పి.ఇ తో చేసినవై వుంటాయి.

ప్లాస్టిక్ స్వతహాగా హానికరం కాదు. కాని వాటికి రంగును ఇవ్వడానికి ఉపయోగించే రంగులు మరియు పిగ్మెంట్స్, పారిశ్రామిక ఎజోడై లు వంటి వాటిలో కాన్సర్ కలుగజేసే గుణాలు ఉంటాయి. పిగ్మెంట్లలో వుండే కాడ్మియం, సీసం కూడా ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించినపుడు అవి కరిగి ఆహారాన్ని కలుషితం చేస్తాయి. కాడ్మియం చిన్న మోతాదులో కలిసినట్లయితే వాంతులు, గుండె జబ్బులు కలుగజేస్తుంది. సీసం వలన మెదడు లోని కణజాలాలు క్షీణిస్తాయి.

పిల్లల ఆట వస్తువులు, పాల బాటిల్స్, నీళ్ళ బాటిల్స్, లంచ్ బాక్స్, సూట్ కేస్, స్టోరేజీ కంటెయినర్స్, కుర్చీలు, బల్లలు, బీరువాలు మొదలగు మనం నిత్యం వాడే గృహోపకరణాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని ఎంతవరకు తగ్గిస్తే అంత మంచిది. మరీ ముఖ్యంగా ఆహారాన్ని వేడి చేయడానికి, భద్ర పరచడానికి ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదని ఆరోగ్య నిపుణుల సలహా. ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులకు ఇకనైనా చెక్ పెడదాం. కాలుష్య రహిత, పర్యావరణ రక్షిత సుందర సమాజాన్ని నిర్మించడంలో మన వంతు కృషి చేద్దాం. మానవుల మేలు కొరకు దేవుడు చేసిన సృష్టిని పరిరక్షించడం మన బాధ్యతగా స్వీకరిద్దాం.

**– సిస్టర్.రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.**



UESI-TS State Level Treasurers Conference 2018

Much-awaited TS treasurer's conference 2018 was successfully conducted on 22nd of August 2018, Praise God. About 80 treasures/representatives from across the state attended prayerfully. Conference started with challenging exposition by Bro. Diwaker Reddy on Treasurer's Life, Prayer, Faith from the life of king Hezekiah. All treasures were motivated from various other topics covered by Bro EJ Moses, Working Committee Secretary and Bro. Dasari Anilkumar. We had a meaningful group bible study from Macedonian Church as how generous they were in the midst of severe trail and excelled in grace giving. Sharing by few treasurers, Treasurer's Top 10 mistakes and Top 10 questions are addressed in the open forum. Finally Bro. Sudhir Gaddam, State Secretary, delivered powerful devotion to test the Lord by giving from the book of Malachi. We could see Holy Spirit guidance throughout the conference and All glory to God. We returned with a sense of God touching everyone and all attendees thanked State Finance Team for conducting such a wonderful conference.

Suresh Arja
Conference Director,
EGF Treasurer, Warangal

# దృష్టి కేంద్రీకరించవలసిన 10 ప్రాంతాలను 2020 లోపల పొందుటకు అనుసరించవలసిన వ్యూహాత్మక ఆచరణాంశములు




తెలంగాణ విద్యార్థి లోకం దేవుడు మనకిచ్చిన పొలము. వారికి రాయబారులుగా ఉండుట మన భాగ్యము. భారముతో, మెలకువతో, ప్రణాళిక బద్ధంగా ప్రతి కాలేజీ సెంటర్‌లో సువార్తతో విద్యార్థులను చేర్చడం మన పరిచర్య ధర్మము. అధిక విద్యార్థి జనాభా కలిగి, ఆయా జిల్లాల్లో ప్రముఖ కాలేజీ సెంటర్‌గా ఉన్నప్పటికీ, విద్యార్థుల మధ్య పరిచర్య ఆరంభదశలో లేదా అసలు లేని స్థితిలో ఉన్న పది (10) ప్రదేశాలను ఈ విద్యా సంవత్సరమునకు గాను (2018-19) **'FOCUS AREAS'** గా **UESI TS-EC** నిర్ణయించడమైనది. ఈ పది కాలేజీ సెంటర్‌లలో పరిచర్య ఆరంభించుటకు, స్థిరపరచుటకు కొన్ని వ్యూహాత్మక ఆచరణాంశములు క్రింద పేర్కొనడమైనది. కావున రాష్ట్ర, రీజనల్, జిల్లా కమిటీల సభ్యులు, **EU, EGF** సభ్యులందరూ ప్రార్థించి, సహకరించి, ఆచరించి, ఈ పది కాలేజీ సెంటర్‌ల విద్యార్థులను సువార్తతో చేరవలసిందిగా కోరడమైనది.

**I. పని ప్రారంభం** – స్టాఫ్ ఆయా ప్రదేశములను సందర్శించి బలాలు, బలహీనతలను, అవకాశాలు, ప్రమాదములను ఆ ప్రదేశములో ఉన్నటువంటి విద్యార్థులు, గ్రాడ్యుయేట్లతో చర్చించి సమగ్ర నివేదికను తయారు చేయవలెను.

– స్టాఫ్ మరియు జిల్లా నాయకులు తరచుగా 'దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతమును' (FOCUS AREA) సందర్శించవలయును.

– ప్రతి జిల్లా కమిటీ తమ ఎజెండాలో 'దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతము' (FOCUS AREA) యొక్క పరిచర్య అభివృద్ధిని చర్చనీయాంశముగా తీసుకొనవలెను.

– రాష్ట్ర కార్యదర్శి ప్రతి ప్రాంతమును సందర్శిస్తారు.

– కొత్తగా వచ్చిన స్టాఫ్‌ను వారి అందుబాటును బట్టి ఈ ప్రాంతాలకు దగ్గరగా ఉంచడం జరుగుతుంది.

**II. ప్రార్థన** – తరచుగా ప్రార్థనాంశాలను పంపడం జరుగుతుంది.

– 'విద్యార్థి వెలుగు' మాసపత్రికలో 'దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతము' ల గూర్చిన సమాచారం ఇవ్వబడుతుంది.

– సంబంధిత జిల్లా కో ఆర్డినేటర్లు 'ప్రెయర్ వాక్స్' ను నిర్వహించెదరు.

– సంబంధిత జిల్లాలోని పయనీరింగ్ టీమ్‌లు పని ప్రారంభంలో సహాయము అందిస్తారు.

**III. ప్రణాళిక** – అన్ని ప్రదేశాలలో 'గాస్పల్ ఈవినింగ్స్' నిర్వహించుట.

– 'సౌవార్తిక బైబిల్ స్టడీ' ని ప్రారంభించుట.

– జిల్లాలో జరుగు ఇ.సి, డి.టి, యల్.టి క్యాంపులకు స్థానిక విద్యార్థులు హాజరగునట్లు ప్రోత్సహించుట.

– పరిచర్య జరుగుచున్న ఇ.జి.ఎఫ్ లతో గ్రాడ్యుయేట్లు సంబంధం కలిగి ఉండునట్లు ప్రోత్సహించుట.

– వ్యక్తిగత బైబిల్ అధ్యయనము (పి.బి.యస్) సామూహిక బైబిల్ పఠనము (జి.బి.యస్) వ్యక్తిగత సువార్త (పి.ఇ) నందు విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇవ్వవలయును.

**IV. దర్శనము – దర్శనమును గుర్తింపచేయుట.**

– స్థానిక విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్లు ఉన్నతంగా ఊహించునట్లు ప్రోత్సహించుట.

– చరిత్రను గుర్తు చేయుడం ద్వారా సభ్యులను ఉత్సాహపరచుట.

– వారికున్న వరములను, తలాంతులను ఉపయోగించునట్లు అవకాశము కల్గించుట.

**V. ప్రోత్సహించుట** – స్థానిక సభ్యులను ప్రోత్సహించుటకు 'విజయగాధలను' వారికి తెల్పుట.

– తగు మూల్యమునకు పుస్తకములను విక్రయించుట.

– జిల్లాలోని అఫ్లియేటెడ్ ఇయులు 'దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతములను' (FOCUS AREAS) దత్తత తీసుకొనవలెను.


– రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశమునకు 'దృష్టి కేంద్రీకరించవలసిన ప్రాంతము' (FOCUS AREA) నుండి ఒక సభ్యుని ప్రత్యేక అతిథి హోదాలో ఆహ్వానించవలయును.

### దృష్టి కేంద్రీకరించ వలసిన ప్రాంతములు
### 2018-20 (FOCUS AREAS)

| | |
|---|---|
| – ఇబ్రహీం పట్నం | – సిద్దిపేట |
| – అగ్రికల్చర్ యూనివర్శిటీ జోన్ | – గద్వాల్ |
| – ఆర్మూర్ | – ఆదిలాబాద్ |
| – సత్తుపల్లి | – కరీంనగర్ |
| – జనగాం | – భువనగిరి |

### యుఇయస్ఐ ఫార్మేషన్ డే
## గ్రాడ్యుయేట్లకు ఓ గొప్ప అవకాశం

సెప్టెంబరు, 18, యుఇయస్ఐ ఫార్మేషన్ డే సందర్భముగా ప్రతి గ్రాడ్యుయేట్ మీ ఇయూలోని ఐదుగురు విద్యార్థులకు "విద్యార్థి వెలుగు" వార్షిక సబ్స్క్రిప్షన్ చెల్లించి వారికి బహుమతిగా ఇచ్చుటకు ఈ గొప్ప అవకాశాన్ని, సందర్భాన్ని ఉపయోగించుకొండి. అది వారి జీవితంలో తీపి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. **– ఎడిటర్ వి.వి.**




## అపోస్తలుల కార్యములు 13-28 అధ్యాయములు

# PUZZLE

## Across :

5. ప్రభువు యొక్క తిన్నని మార్గములను చెడగొట్టుట వలన గ్రుడ్డి వాడైనవాడు.
7. విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించినవి.
9. లుస్త్రలో బర్నబాకు ఇవ్వబడిన పేరు (call it from back).
10. యెరుషలేములో వలే పౌలు మరెక్కడ సాక్ష్యమివ్వవలెను?
12. మిషనరీ ప్రయాణాలు ప్రారంభమైన ప్రాంతము. (call it from back)
13. ఈ సముద్రము ప్రయాణములో పౌలు రొట్టెను విరిచాడు. (call it from back).
15. యూదులు పౌలును చంపు వరకు దేనిని పుచ్చుకొనమని ఒట్టుపెట్టుకొనిరి?




## Down :

1. పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే విననివారి ప్రాంతము (call it from down).
2. ఎంత కాలం పౌలు తన అద్దె యింట ఉండి పరిచర్య చేసాడు?
3. దేవుడు తన స్వరక్తమివ్వడము ద్వారా సంపాదించబడినది.
4. అ.పో.కార్యముల గ్రంధ కర్త యొక్క వృత్తి.
6. దేవుని రాజ్య ప్రవేశము కొరకు విశ్వాసముతో పాటు అనుభవించవలసినవి. (call them from down).
8. పునరుత్థానమును, ఆత్మను నమ్మని వారు. (call them from down)
9. పౌలు సీలలతో కలిసి మిషనరీ యాత్ర చేసిన లుస్త్ర వాడు.
11. అంతటను అందరును పొందవలసినది ఏమిటి?
14. సులభముగా నన్ను క్రైస్తవునిగా చేయ జూచుచున్నావే అని పౌలుతో చెప్పిన వాడు.

Please send your answers to editorvv2018@gmail.com on or before 25th of this month.

## సరైన సమాధానాలు:

1. T. Thukaram , Siricilla
2. Monika Naresh , Kamareddy EGF
3. M. Emmanuel
4. D. Thirumala , Jammigunta
5. D .Rajender,Metpally EGF
6. K .Someswary
7. B .Chandram ,Staff, Adilabad
8. Prasanth Velpula
9. Mary Swarna Priya, Mancherayala EGF
10. N. Mohan, Staff, Karimnagar
11. Ch. Sushmaprabhakar, staff sangareddy

## LAST MONTH KEY

**నిలువు**

2 గారడీ వాడు
3 సౌలు
5 యోసేపు
6 సహవాసము
8 ఆదిసంఘము
9 మూడు గంటలు
10 కొర్నేలీ
12 తబిత
14 యేసు

**అడ్డం**

1 సజీవుడుగా
4 యోవేలు
7 వాక్యము
9 మూలపురుషుడు
11 భూదిగంతములు
13 గమలీయేలు
15 దూత

- Sis. Aruna Ravi Kumar, Staff, Kamareddy.

ప్రియమైన UESI - TS సభ్యులందరికి ప్రభువైన క్రీస్తునామములో శుభములు.

**యుఇయస్ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.**

రాష్ట్ర కోశాధికారుల సమావేశము దేవునికి మహిమకరముగా జరిగినందుకు ఆయనకే మహిమ (Ephesians 3:21), సెలవు రోజు విషయములో చాల సందిగ్ధత ఉన్నప్పటికీ 80 మంది హాజరు కాగలిగినారు. దీని విషయములో ప్రార్థించి, ప్రోత్సహించిన మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి వందనములు. ప్రతి అంశమును ఎంతో చక్కగా బోధించిన ప్రతి రిసోర్స్ పర్సన్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. ముఖ్యమైన 5 అంశములు మీముందుకు తీసుకొస్తున్నాను.

1.రాష్ట్రము మొత్తము రాబడిలో EU విద్యార్థుల Contribution చాల తక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని EUs తప్పకుండ ఇవ్వడము మొదలుపెట్టేలా ప్రోత్సహించాలని

2.రాష్ట్ర బడ్జెట్ 7Lacs కానీ ప్రస్తుతము మనకి అతికష్టము మీద వస్తున్న రాబడి 5.2Lacs మాత్రమే, కాబట్టి అన్ని EGFs వెంటనే స్పందించి తగినంత తప్పకుండ పెంచాలని

3.పరిచర్య పట్ల భారముకలిగి అందరమూ ప్రార్థించి దేవుని ప్రేరేపణ బట్టి తమ స్థానిక EU/EGFS లో ఇస్తూనే దేవుడు వారికి ఇచ్చిన సామర్థ్యము కొలది STATE ఆఫీస్ కి పంపిచవలసినదిగా ప్రోత్సహించాలని

4.రాష్ట్ర treasury ని ప్రతి మాసము దాదాపుగా ZEROతో మొదలుపెడతాము, అలానే సంవత్సరములో ఒక్కసారైనా ప్రతి EGF వీలైతే వారి స్థానిక treasury ని పూర్తిగా ఖాళీ చేసి State/Nation కి పంపించి ZERO నుండి మొదలుపెట్టాలని.

5.స్థానిక treasury, ప్రోగ్రామ్స్ కి వచ్చే ఆదాయము మరియు అయ్యే ఖర్చుల గురించి ఆడిటింగ్ చేయడము చాలా అవసరమని, EU ఐతే సీనియర్ అడ్వైజర్ తో కలిసి మరియు EGF ఐతే ప్రెసిడెంట్, సెక్రటరీ తో కలిసి ఆడిటింగ్ చేయాలని నిర్ణయము తీసుకోవడం జరిగింది.

**స్తుతించండి:**

1. స్టాఫ్ కు సకాలములో జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి, ఇంతకుముందు ఉన్న కొరత తీర్చబడినదాన్ని బట్టి.
2. రాష్ట్ర కోశాధికారుల సమావేశము 22 ఆగస్టు 2018 న దేవునికి మహిమకరముగ జరిగినందుకు.
3. నూతనముగా తీసుకున్న ఇద్దరు స్టాఫ్ కోఆర్డినేటర్స్ ను బట్టి.

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7 లక్షల కొరకు.
2. స్టాఫ్ కి మిగిలిన 30% insurance ప్రీమియం.
3. స్టడీ సెంటర్ డైనింగ్ హాల్ మరియు మీటింగ్ హాల్ పనులు మొదలుపెట్టులాగున, కావలిసిన 56 lacs గురించి.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

## UESI-TS MONTHLY REQUIREMENT - Rs. 7.0 Lacs.
### AUGUST - 2018

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| General Fund | 5,82,356:00 | Field Staff HRA, CA, etc | 1,75,091:00 |
| Staff Support | 56,000:00 | Field Staff Salaries | 2,24,034:00 |
| | | Office Staff Salaries | 58,792:00 |
| | | Repairs & Maintenance | 17,624:00 |
| | | Office rent & Maintenance | 12,800:00 |
| | | Camps and conferences | 21,430:00 |
| | | Committee Meetings | 5,517:00 |
| | | EU Students travel and Mobile | 1,440:00 |
| | | Health Insurance | 14,678:00 |
| | | TS-EGF | 3,000:00 |
| | | Uttarakhand | 16,000;00 |
| | | SWF | 31,700:00 |
| | | Transferred to previous deficit | 55,893:00 |
| | | Closing Balance | 357:00 |
| TOTAL | 6,38,356:00 | TOTAL | 6,38,356:00 |



# UESI @ 65

On UESI's 65th foundation day, once again our heart is bubbling with joy and ecstasy. We are jubilant because we have seen and witnessed the God's faithfulness towards us in these 65 years. We are delighted because the ministry which started in a small drawing room of Prof. Enoch has now become a great tree which attracts the thousands of souls hungry and thirsty for our redeeming Lord -- the only way, the truth and the life for humankind. At 65, UESI has truly become a pan India movement for our soon coming King Lord Jesus Christ. We thank God for his great work that he has been doing through UESI. We are grateful that he has made us worthy to serve Him and to witness for him. On this occasion, UESI board heartily congratulates all students, staff and graduates and celebrate the year by renewing our vow to serve the Lord more passionately.

At 65, UESI has not only spread in all the states and union territories of India but our graduates are also carrying the torch of UESI in USA, England, Australia, Caribbean Irelands, and several other countries. UESI board deeply appreciate and acknowledge their great contributions and commitment towards ministry. May God use our overseas graduates more powerfully for His kingdom and bless their families.

However, at this juncture, UESI is facing far greater challenge both externally and internally. Democratic fabric of our country is at risk due to growing communal intolerance, erosion of value system and self-centered consumerism which has little sensitivity to others. Internally, our society (probably we too) becoming indifferent to pursue purity, love, peace, justice through reconciliation (with God,a with one another and with God's creation). At this point of time our role as lover of Lord's word, laws and righteousness has become pivotal. The righteousness builds a nation and unless society is transformed by word of God, it will unlikely to pursue the paths of righteousness. Let all who are associated with UESI evaluate ourselves whether we are truly committed to transform our society through love of Jesus and by living a life that vividly demonstrate the power of His redeeming grace in us. May the Lord bless UESI family to be the agent of transformation for our society and nation. Let the Lord of Hosts keep us from all deceitfulness as we pursue the way of truth earnestly.

Bro. HIMADRI SINHA, President, UESI

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.